ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ADVERTISING HERE
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

**SUPHALA AKSHARAM**


WEDNESDAY 20 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 145 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 20 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 145 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే



# కేంద్రం యూరియా రాజకీయం





**హైదరాబాద్,ఆగస్టు19:**
యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరు వులు,పురుగు మందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి
బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది
పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఆగస్టు19:**
తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా

## తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం
రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం
తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సిఎం రేవంత్ వినతి



**హైదరాబాద్,ఆగస్టు19:**
పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్వన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం

## ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు
ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఆగస్టు19:**
ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో



## కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

నివేదికపై స్టే ఇవ్వాలని కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లు
త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు
హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ




**హైదరాబాద్,ఆగస్టు19**
: కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి,

## హైదరాబద్ బ్రాండ్‌కు తగ్గట్లుగా గణేశ్ ఉత్సవాలు

ఉత్సవాలు..ఊరేగింపులకు..నిమజ్జనాలకు భారీగా ఏర్పాట్లు
ప్రజలు, ఉత్సవ సమితి సంఘాలు పూర్తిగా సహకరించాలి
సమిక్షా సమావేశంలో మంత్రి పొన్నం విజ్ఞప్తి



## ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ



**న్యూఢిల్లీ,ఆగస్టు19:**
భారత్-చైనా సంబంధాలలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. భారత్, చైనా మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ఏడాది రష్యాలోని కజాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తన భేటీ-అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చిందన్నారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ-అయ్యారు. అనంతరం

## భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు
వ్యవసాయశాఖమంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



# కేంద్రం యూరియా రాజకీయం

కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది.

నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే. ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో
సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సి. హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్‌ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు-కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాత్తు÷నై వారిచే ఏర్పాటు- చేసిన ప్రత్యేక కమిటీ- విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీ-లను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ-లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు- మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్‌ఓ మల్సూర్‌లు అందచేశారు.

# హైదరబాద్ బ్రాండ్‌కు తగ్గట్లుగా గణేశ ఉత్సవాలు

హైదరాబాద్,ఆగస్టు19:హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల గణేష్ ఉత్సవాలు-2025 ఏర్పాట్ల పై ఎంసిఆర్ హెచ్‌ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్న గణేష్ ఉత్సవాలు-2025 సజావుగా జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతునన్నారు. భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ధార్మిక కార్యక్రమాన్ని గతం సంవత్సం కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నిర్వహకులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని విద్యుత్ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే రోడ్డు సేఫ్టీ కార్యక్రమం ద్వారా నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు- తెలిపారు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బతింటు-న్నాయని చెప్పారు. అదనపు నిధులతో దెబ్బతిన్న రోడ్లకు నార్మల్ కండిషన్ కు తెస్తున్నట్లు- తెలిపారు. ఎండోమెంట్, సాంస్కృతిక శాఖలు ఉత్సవ ప్రాధాన్యాన్ని సమాజానికి ఉపయోగపడేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సంబంధిత అన్ని ప్రభుత్వ
శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. గణేష్ ఉత్సవాలలో శాఖలు తమకు ఇచ్చిన భక్తి భావంతో బాధ్యతను నిక్కచ్చిగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది అందరి పండుగ. హైదరాబాద్ లో జరిగే బిగ్గెస్ట్ ఫెస్టివల్. అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ సమితి ,ప్రజలు పరస్పర సహకారంతో సక్సెస్ చేద్దామని మంత్రి అన్నారు. మేయర్ గద్వాల విజయలక్ష్మీ మాట్లాడుతూ.... గణేష్ ఉత్సవాల నిర్వహణలో జీహెచ్‌ఎంసీది అతిపెద్ద బాధ్యత అని అన్నారు. వేడుకల్లో జీహెచ్‌ఎంసీ చేస్తున్న ఏర్పాట్ల పై కమిషనర్ సమావేశంలో సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. లోటుపాట్లు సమీక్షించుకుంటూ గత సంవత్సరం కంటే వైభవంగా వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు గాని, కమిషనర్ కు గానీ తెలిజేస్తే ...వాటిని పరిష్కరిస్తామని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున నిర్వాహకులు, ప్రజలు, యంత్రాగం అప్రమత్తంగా ఉంటూ ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సేఫ్ గా జరుపుకుందామని అన్నారు. డీజీపి డా జితేందర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం, సహకారంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు- చేస్తుందన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా సిబ్బందిని డ్యూటీ కి ఉపయోగిస్తామని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఎలాంటి గ్యాప్ లేకుండా సమన్వయం చేసుకుంటే వేడుకలు బాగా జరుగుతాయన్నారు. వర్షం పడుతున్నందున ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపి సూచించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే గణేష్ ఉత్సవాలలో జీహెచ్‌ఎంసీ కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు. జీహెచ్‌ఎంసీ అన్ని విభాగాలు, ఇతర శాఖలతో సమన్వయంతో పౌరుల సౌకర్యం, భద్రత దృష్ట్యా నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఊరేగింపు జరిగే ప్రధాన మార్గాలు , జాతీయ రహదారుల్లో గుంతలు పూడ్చడం ,రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్నట్లు- తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు- శుభ్రతా చర్యలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు-, వైద్య శిబిరాలు, కృత్రిమ పాండ్ ల నిర్మాణం వంటి ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ బృందాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు- ప్రధాన చెరువులు, నిమజ్జన స్థలాల్లో క్రేన్లు, పరికరాలను సిద్ధం చేస్తున్నాయన్నారు. నగర ప్రజలకు 2 లక్షల ఎకో ఫ్రెండ్లీ గణేష్ ల ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వేడుకల్లో బడ్జెట్, మౌలిక సదుపాయాల సహకారం అందిస్తున్నామని కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేష్ మండపాలకు గత సంవత్సరం లాగే ఉచిత విద్యుత్ అందిస్తామని విద్యుత్ సంస్థ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.

# తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.
రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్‌ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్‌ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.
రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు- తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టే-టె-÷-మంట్లు- రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది

# భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

**హైదరాబాద్,ఆగస్టు19:**

కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు- చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పోలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు-గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. హార్టికల్చర్ శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రిగారు పేర్కొన్నారు. యూనివర్సిటీ-లో పరిశోధన, సాంకేతిక పరిజజానం, ఆధునిక బోధన విషయాలలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రిగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో
వ్యవసాయకమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి గారు, వైస్ చాన్స్ లర్ రాజిరెడ్డి గారు, వ్యవసాయశాఖ సెక్రటరి శ్రీ రఘునందన్ రావు గారు, వ్యవసాయ కమిషన్ సభ్యులు మరియు యూనివర్సిటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

న్యూఢిల్లీ,ఆగస్ట్19: ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ-మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6
లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట-బుంది గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

# ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశారు.వాంగ్ యీని కలవడం ఆనందంగా ఉంది. గతేడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పటినుంచి.. ఇరుదేశాల సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. పరస్పర ప్రయోజనాలు, సున్నిత అంశాలను గౌరవించడం ద్వారా ఇది సాధ్యమైంది. చైనాలోని తియాంజిన్‌లో నిర్వహించనున్న 'షాంఘై సహకార సంస్థ' శిఖరాగ్ర సదస్సు సమయంలో జిన్‌పింగ్‌తో సమావేశం కోసం ఎదురు చూస్తున్నాను. భారత్, చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు.. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి, అభివృద్ధికి దోహదపడతాయని ప్రధాని మోదీ'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ తదితరులతో వాంగ్ యీ సమావేశమైన విషయం తెలిసిందే. పరస్పర గౌరవం, సున్నితత్వం, ప్రయోజనాల ఆధారంగా ఇరుదేశాల సంబంధాలు ముందుకు సాగాలని జైశంకర్ ఆకాంక్షించారు. చైనాలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అజిత్ డొభాల్ అధికారికంగా ప్రకటించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక నివాసం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యిని సాదరంగా ఆహ్వానించారు. ఇది కేవలం ఒక సాధారణ టీ- సమావేశం మాత్రమే కాదు. అత్యంత కీలకమైన దౌత్య సమావేశమని చెప్పవచ్చు. రెండు దేశాల మధ్య గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ భేటీ-కి చాలా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానంగా 2020లో లడఖ్ గాల్వాన్ లోయ వద్ద జరిగిన ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు మారింత ఉద్రిక్తంగా మారాయి. అలాంటి సమయంలో ఇద్దరు ప్రముఖ నేతలు ఒకే టేబుల్ వద్ద కలవడం ఆసక్తికరంగా మారింది.
వాంగ్ యి మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇది భారత్-చైనా సంబంధాలలో పురోగతి సాధించే విషయమని చెప్పొచ్చు. ఈ సమావేశం సైనిక, దౌత్యపరమైన చర్చలను ముందుకు తీసుకెళ్లడం పై దృష్టి సారించింది. 2020 నుంచి రెండు వైపులా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరు దేశాలు కష్టపడుతున్నాయి. మోదీ, వాంగ్ యి ఈ సమ్మిట్ కోసం ఎజెండాను నిర్ణయించనున్నారు. దీంతోపాటు- రెండు దేశాల మధ్య సహకారాన్ని ఎలా బలోపేతం చేయడం, ఇటీ-వలి ద్వైపాక్షిక సంబంధాల గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఉద్రిక్తతలను తగ్గించడానికి, సంబంధాలను బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ- పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.
పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు.
జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి "బంగారు" అడుగు

**వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణి**

**సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం**

**భవిష్యత్ లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ పొందనున్న సంస్థ**

**సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి**

**హైదరాబాద్ /సింగరేణి భవన్/ 19 ఆగష్టు / అక్షరం న్యూస్ :**
సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్గా నిలిచినట్లు సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ....

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలుబొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ను వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్స్ను సింగరేణి దక్కించుకోవడం విశేషం.

# ఆగస్టు 22 ఛలో ప్రజా భవన్ కు వేలాదిగా కదిలి రావాలి.

**జేఏసీ నాయకుల పిలుపు.**

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని చేస్తున్న జేఏసీ నాయకులు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/19 ఆగష్టు/ అక్షరం న్యూస్ :**
సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఐటీయూ కార్యాలయంలో సమావేశం అయ్యారు. జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి మల్లెల రామనాథం కరుణాకర్ గోపాల్ రావు భూక్య రమేష్ రవి మాట్లాడారు.




మంగళవారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి , కరుణాకర్, మల్లెల రామనాథం, భూక్యా రమేష్, విజయ్ , గిరిబాబు పాల్గొన్నారు

## ఆగస్టు 24న హన్మకొండ అంబేద్కర్ భవన్లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 19 :**
పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ దేశ అటవీ సంపదను కాపాడుతున్న అమాయకపు ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో చంపవద్దని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ఆదివాసి హక్కులు- కార్పోరేటీకరణ కగార్ హత్యకాండ కాల్పుల విరమణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో 2024 నుంచి మావోయిస్టులను అణిచివేత పేరిట కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టులను హత్య చేసిందని ఆరోపించారు. 17నెలల కాలంలో దాదాపుగా 540మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య చేశారని, ఛత్తీస్గఢ్ అడవుల్లో ఖనిజ వనరులను అదాని, అంబానీలకు దోచిపెట్టేందుకు ఈ హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అడవి సంపదను కొల్లగొట్టేందుకు ఆదివాసీలను అడవుల్లో నుంచి తరిమికొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. మోదీ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండను నిలిపివేయాలని, మావో యిస్టులతో శాంతిచర్చలను జరుపాలని ఆదివాసీలకు అండగా ఉండాలని ఆగస్టు 24న హనుమకొండ లోని అంబేద్కర్ భవనంలో నిర్వహించనున్న బహిరంగ సభకు మేధావులు బుద్ధి జీవులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు రామటెంకి మల్లేష్, జనగామ రాజన్న, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, కంక లింగయ్య ,కళాకారుడు జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గంలో రూ. 22 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /19 ఆగష్టు / అక్షరం న్యూస్ :**
ఇల్లందు నియోజకవర్గంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విస్తృతంగా పర్యటించి, 22 కోట్ల వ్యయంతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు.టేకులపల్లి మండల పరిధిలో పంచాయతీరాజ్ శాఖ చేపడుతున్న కోక్యా తండా నుండి పాత తడికలపూడి వరకు 1.25 కోట్ల రూపాయలతో బీటీ రహదారి, థవుర్యా తండా నుండి కోక్యా తండా వరకు 1.45 కోట్ల రూపాయలతో బీటీ రహదారి, థవుర్యా తండా నుండి పాత తడికలపూడి వరకు లక్ష్మీపురం వద్ద రూ. 83 లక్షల వ్యయంతో స్లాబ్ కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పాతతండా నుండి రాంపురం వరకు2.5 కోట్ల రూపాయలతో హై లెవల్ వంతెన నిర్మాణానికి పేట్రంచేలక వద్ద రెండు కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి, కిష్టారం గ్రామంలో పీఆర్ రోడ్ నుండి స్మశానవాటిక వరకు హై లెవల్ వంతెన నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.ఇల్లందు మండల పరిధిలో మొండికుంట నుండి రామచంద్రాపురం రహదారిపై వాగు వద్ద ఆరు కోట్ల రూపాయలతో నిర్మించనున్న హై లెవల్ వంతెన , ఇల్లందు పట్టణంలోని జె.కె. కాలనీలో 1.56 కోట్లతో మినీ స్టేడియం అభివృద్ధి పనులు మరియు సౌకర్యాల కల్పనకు పనులకు, శంకుస్థాపన చేశారు. రహదారులు మరియు భవనాలు శాఖ ఆధ్వర్యంలో ఇల్లందు మండలంలోని లలితాపురం గ్రామంలో ఖమ్మం%-%యెల్లందు రహదారి విస్తరణ, డివైడర్లు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు రూ. 3.5 కోట్ల వ్యయంతో పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కి కట్టుబడి ఉందని, ముఖ్యంగా రహదారులు, వంతెనలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రజలకు శాశ్వత సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధికి రవాణా సౌకర్యాలు అత్యంత కీలకమని, ఈ దిశగా రోడ్లు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లాలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలు అమలులోకి రాబోతున్నాయని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి శాఖ ఈ ఈ వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోల వల్లనే చరిత్ర సజీవంగా నిలుస్తుంది

**సమతా సైనిక దళ్ మార్షల్ దుర్గం నగేష్**

**జ్యోతి నగర్ఎన్టిపిసి, ఆగస్టు 19: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
చరిత్రను సజీవంగా నిలిపేది,నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియో గ్రఫి అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. మంగళవారం సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1837 లో డాగ్యురోటైప్ ప్రక్రియను కనుగొన్న జ్ఞాపకార్థంగా నేడు ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ప్రపంచంలోనే ఫోటోగ్రఫీ వైవిధ్యమైన కళగా నిలుస్తోందని అన్నారు. అనంతరం ఎన్టిపిసి కి చెందిన ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్టు కంది నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కంది నాగరాజు గత 10 సంవత్సరాల నుండి ఫోటోగ్రాఫర్ గా, జర్నలిస్టుగా సేవలందిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారంలో నాగరాజు ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమత గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, దుర్గం వెంకట నరసయ్య, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, జనగామ రాజన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ 33వ జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 19 /అక్షరం న్యూస్ :**
ట్రైబల్ భాషకు ప్రాధాన్యత కల్పిస్తూ, వారి జీవన విధానానికి మరియు ఆచారాలకు, కట్టు బాట్లకు, గిరిజన సంక్షేమం కోసం పాటుపడుతున్న భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పుట్టినరోజు వేడుకలు ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఘనంగానిర్వహించారు.

మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ 33వ జన్మదినం సందర్భంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన పుట్టినరోజు జ్యోతి వెలిగించి కేక్ కట్ చేశారు. అనంతరం ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఆయనకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏడిఎంహెచ్వో సైదులు, డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డి ఎం జి సి సమ్మయ్య, హెచ్ఎన్ టిసి ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ మరియు వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా చేతన పుట్టినరోజు వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 19 /అక్షరం న్యూస్ :**
పట్టణం లోని కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తన కుమార్తె చేతన భూక్యా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, పట్టణ ప్రముఖులు కొప్పుల మురళి, జిందా ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం చేశారు. చేతన పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్, ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టినరోజు వేడుకలను కూడా ఇదే వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మాన్ సింగ్, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, వసంత, భాస్కర్, ఆశ తదితరులు పాల్గొన్నారు. తమ పిల్లల పుట్టినరోజులను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ద్వారా వారు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

## ఆగస్టు 21న జరిగే భద్రాచలం మండల బిఆర్ఎస్ విస్తృత సమావేశం జయప్రదం చేయండి...

**బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ అకోజు సునీల్ కుమార్**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 19 /అక్షరం న్యూస్ :**
ఈనెల 21న భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్ లో జరిగే భద్రాచలం మండల టిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు..భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్న పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు హాజరు కావాలని కోరారు..ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నియోజవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణ ,తాండ్ర వెంకటరమణ తదితర నాయకులు హాజరై ప్రసంగిస్తారని అన్నారు..కావున పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్ , మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక, అంబటి కర్ర కృష్ణ,బసిబోయిన మోహన్ రావు,పసుపులేటి రమేష్, రావూరి రవి కిరణ్,రాఘవ, బాడిస నాగరాజు, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, నోముల రామిరెడ్డి తదితరులు ఉన్నారుల



# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ
-లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను ఫైనల్ చేయాలి
-ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి
-ఇందిరా మహిళా డైయిరీపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 19 (అక్షరం న్యూస్):**
పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటు-ందని, పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ- ఏర్పాటు- చేయడం జరిగిందని, పాడి పశువుల కొనుగోలు, రవాణా, భీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. పాడి పశువుల పంపిణీతో పాటు- అవసరం, అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు- పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చా. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల వారీగా లబ్దిదారుల కేటాయింపు, జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు. పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు. రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని, వారి ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటు-ందని అన్నారు. ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటు-వంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-ఇందిరా గిరి జల వికాసం అమలు వేగవంతం చేయాలి
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి
-వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్‌లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 19 (అక్షరం న్యూస్):**
వనమహోత్సవం క్రింద ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు, ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాకు ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు 25.71 లక్షల మొక్కలు నాటామన్నారు. శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మొక్కల పచ్చదనంతో స్పష్టమైన మార్పు రావాలన్నారు. నగరం, పట్టణాల్లో మీడియన్స్ పచ్చదనం తో తీర్చిదిద్దాలన్నారు. గ్రామాల ప్రారంభం వద్ద గ్రామం పేరు, వనమహోత్సవం-2025 బోర్డులు ప్రదర్శించి, గ్రామాల్లో ప్రవేశం వద్ద పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండేలా చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 75 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 52 కేసులు కోలుకున్నాయని, 23 కేసులు యాక్టివ్ గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన ఇళ్ళు, పరిసర 60 ఇండ్లలో ఫీవర్ సర్వే, యాంటీ- లార్వా చర్యలు చేపట్టాలన్నారు. లక్షణాలున్న వారికి వెంటనే పరీక్షలు చేయాలన్నారు. ఎంపీవో లు క్షేత్ర పర్యటనలు చేసి, పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 16 వేల 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 12 వేల 574 ఇండ్ల మార్కింగ్ పూర్తిచేసి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. తెలిపారు. మిగులు ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. పురోగతి లో వెనుకబడ్డ మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానెల్ ల ఏర్పాటు- దిశగా చర్యలు చేపట్టిందని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానెల్ ల ఏర్పాటు-కు ఇప్పటి వరకు ఇంకనూ ప్రభుత్వ కార్యాలయాల వివరాలు సమర్పించని శాఖల అధికారులు, నిర్దేశిత నమూనా లో వివరాలు రెండు రోజుల్లోగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జీరో పవర్ బిల్లుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లో లైన్ ప్రాంతాలు, పునరావాస కేంద్రాల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలకు నీరు నిలిచిన ప్రాంతాల్లో యాంటీ- లార్వా పిచికారీ, ఆయిల్ బాల్స్, గంబుషియా చేపలు వదలడం చేయాలన్నారు. త్రాగునీటి వనరుల్లో ట్యాంకుల శుభ్రం, క్లోరినేషన్ చేపట్టాలన్నారు.
ప్రభుత్వం ఇందిరా గిరి జల వికాస పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ పథకం క్రింద పోడు పట్టా ఉన్న ప్రతి రైతు పొలంలో సోలార్ పంప్ సెట్ల ద్వారా మోటార్ ఏర్పాటు- కు చర్యలు చేపట్టనుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 11 వేల 786 మంది లబ్ధిదారులకు చెందిన 27 వేల 447 ఎకరాల్లో ఈ పథక లబ్ది చేకూరుతుందన్నారు. గ్రౌండ్ వాటర్ శాఖ సమన్వయం తో ఎక్కడ నీటి లభ్యతకు ఉందో గుర్తించి, రాబోయే 3 సంవత్సరాల్లో లబ్దిదారులందరికి పథక లబ్ది చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్స్, త్రాగునీటి వసతికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. నెల రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద జిల్లాలో గ్యాప్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో లాగిన్ యాక్టివేట్ చేయాలి. జిల్లాలో ఎన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీటి వసతి లేదో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో ఎన్ని హౌజ్ హెూల్డ్స్ ఉన్నాయి, ఎన్ని వాటర్ కనెక్షన్లు ఉన్నవి నివేదిక ఇవ్వాలని, నీటి వసతి లేనిచోట ఇజిఎస్ ద్వారా నీటి వనరుల ఏర్పాటు- కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, భద్రాచలం ఐటిడిఎ ఏపీవో డేవిడ్, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

- ఉపాధి కల్పించే మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ఆదుకోవాలి.
- పెంచిన రాయల్టీ, పర్మిట్, సీవరేస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి...
-వైఎస్ఆర్ హయాంలో ఇచ్చిన 40శాతం సబ్సిడీని పునరుద్ధరించాలి..
-గ్రానైట్ ఉత్పత్తులపై కేంద్రం జీఎస్టీని తరానికి తగ్గించాలి..
-5 హెక్టార్లలోపు క్వారీలకు ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఇవ్వాలి..
-సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**ఖమ్మం, ఆగస్టు 19 (అక్షరం న్యూస్):**
గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీ-యూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, టీ-జీఎస్ఎఫ్ నైట్ అసోసియేషన్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్, కమర్తపు గోపాలరావు. మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, సారా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు ఊగు నర్సింహారావు, సీపీఐ(ఎంఎల్) మ్లాసన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పిలుపునిచ్చారు. గ్రానైట్‌పై పెంచిన రాయల్టీ, పర్మిట్, సీనరేస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలనీ, 12 ఏళ్ళుగా రావాల్సిన సుమారు రూ.20 కోట్ల సబ్సిడిని వెంటనే విడుదల చేయాలని, వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన 40శాతం సబ్సిడీని పునరుద్ధరించాలని, గ్రానైట్ ఉత్పత్తులపై 18శాతం ఉన్న జీఎస్టీని 5శాతానికి తగ్గించాలని కి హెక్టార్లలోపు క్వారీలకు షరతులు లేకుండా ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. గ్రానైట్ అసోసియేషన్ వల జిల్లా మాటీ- అధ్యక్షులు తమ్మినేని కోటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక హరిత గార్డెన్లో మంగళవారం ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

**జీవనోపాది సమస్యగా చూడాలి : సీఐటీ-యూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు**
గ్రానైట్ సంక్షోభాన్ని లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి సమస్యగా చూడాలని సీఐటీ-యూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు అన్నారు. గ్రానైట్ సంక్షోభానికి ముఖ్య కారణం ఏంటి? అంతర్జాతీయ మార్కెట్లో వాటా భారతదేశ పారిశ్రామిక ఉత్పత్తులదన్నారు. దీనిలోనూ ప్రధానంగా గ్రానైట్ తెలంగాణ, ఆంధ్ర, రతీస్ గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోనే లభిస్తుందన్నారు. కార్మికులు కోసం ఉద్దేశించిన రూ.1.9 లక్షల కోట్ల ప్రొడక్షన్ లిక్విడ్ ఇన్సెంటివ్ను ఉత్పత్తి పెంపుదు ఉపయోగిస్తున్నారని తెలిపారు. మధ్య చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించికపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. గ్రానైట్ సంక్షోభాన్ని దీర్ఘకాలిక దృష్టితో చూడాలన్నారు.

**గ్రానైట్ పరిరక్షణకు దశలవారీ ఉద్యమాలు : సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**
గ్రానైట్ రంగ పరిరక్షణకు దశలవారీ ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో విస్తరించివున్న గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది కార్మికులు జీవిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రత్యక్షంగా 35వేల మంది పరోక్షంగా లక్ష మంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ పరిశ్రమ రకరణాల కారణాలతో తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. జిల్లాలో సుమారు 450 ఫ్యాక్టరీలుంటే ఇప్పటికే వందకు పైగా మూళవడ్డాయన్నారు. అనేక క్వారీలు కూడా నష్టాల్లో కూరుకు పోయామని తెలిపారు. జిల్లాలో ప్రధానంగా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే గ్రానైట్ పరిశ్రమలు విస్తరించి ఉన్నాయని తెలిపారు. సంక్షోభంలో పడిన గ్రానైట్ పరిశ్రమలను ఆదుకోవాల్సిన అవసరం మంత్రులపై ఉందన్నారు. ఇటీ-వల రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీ కరశాతం పెంచిందని వినిట్-షీ పేరుతో 40శాతం పన్నులు పెంచారని తెలిపారు. రాయల్టీ పెంచటం వల్ల ఒక్కో క్యూబిక్ మీటర్‌పై రూ. 1,200 అదనపు భారం పడుతుందన్నారు. గత మూడేళ్లలో 115 శాతం పన్నులు గ్రానైటీ- పెంచారన్నారు. ఫ్యాక్టరీని నిలిపివేసినా ఎలక్ట్రిసిటీ- చార్జీలు విధించటం సరికాదన్నారు. గ్రానైట్ రంగం మూత పడితే దానిపై ఆధారపడి జీవించే వారే కాకుండా జిల్లా అభివృద్ధిపైనా ప్రభావం పడుతుందన్నారు. 30శాతం నుందికి పైగా మధ్యతరగతి విద్యావంతులు పరిశ్రమలను పెట్టి ఉపాధి పొందుతూ ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. ఇటు-వంటి గ్రానైట్ పరిశ్రమను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనెలాఖరు నాటికి జిల్లాలోని ముగ్గురు మంత్రులను కలిచి సమస్యను వివరించాలని, అయినా పరిష్కారం కాని పక్షంలో ఆయా పార్టీల రాష్ట్రనాయకత్వంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలవాలని ప్రతిపాదించారు. బయినా గ్రా-కై-ట్ రంగ పరిశ్రమలు పరిష్కారం కాని పక్షంలో ఖక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

**గ్రానైట్ ఆదాయంగా కాకుండా ఉపాధిగా చూడాలి టీ-కేజీఎస్ఎఫ్ వోన్ జిల్లా అధ్యక్షులు యుగంధర్ :**
గ్రానైట్ రంగాన్ని ప్రభుత్వాలు ఆదాయమార్గంగా కాకుండా ఉపాధిగా చూడాలని టీ-కేజీఎస్ఎఫ్ వోన్ జిల్లా అధ్యక్షులు యుగంధర్ సూచించారు. రాజకీయాలకు అతీతంగా 451 ఫ్యాక్టరీల పరిరక్షణకు కృషి చేస్తున్న పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రానైట్ పై సెంట్రల్ ఎ-కై-స్టు-న్ల రద్దు చేయాలని కోరాడు. క్వారీల కోసం పట్టాల్యాండ్ పర్మిషన్ తీసుకోవాలంటే రూ.30 లక్షల పరకు ఖర్చు వస్తుందన్నారు. రూ. గోవోలున్న అప్లికేషన్ ఫీజును రూ. లక్షకు పెంచారని తెలిపారు. పోరాటాలతోనే 28శాతం ఉన్న జీఎస్టీని 15శాతానికి తగ్గించుకున్నామని, దీనిని కళాజానికి తగ్గించుకోవాలన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కొలతలు కాకుండా స్లాబ్ విధానం తీసు కొచ్చారని తెలిపారు. క్యూబిక్ మీటర్, వార్థిని 4,900 నుంచి రూ.6,900కు 20 శాతం పెంపుతో గ్రానైట్ పరిశ్రమ మరింత ఆగాధంలోకి నెట్టివేయబడుతుందన్నారు. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా జసిఎస్ ఆఫీసర్లే ఈ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు- అనుమానం వ్యక్తం చేశారు. సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపాడు గ్రానైట్ పరిశ్రమలపై మోయగలిగే భాగాన్ని మాత్రమే వేయాలని కోరారు.

**గ్రానైట్ మనుగడ లేకపోతే జిల్లానే ప్రమాదం :**
గ్రానైట్ మనుగడ లేకపోతే జిల్లాకే ప్రమాదమని సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా గ్రానైట్ రంగం తన ప్రాబవాన్ని కోల్పోతోందన్నారు. మోడీ ప్రభుత్వం ఐదా పారిశ్రామిక వేత్తలకు రూ.16 లక్షల కోట్లు- మాఫీ చేసినప్పుడు జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమలకు రావాల్సిన రూ.20 కోట్ల సబ్సిడీని ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. చెలీ ఇండస్ట్రీగ్రా ఉన్న గ్రానైటు-న్ల పాలకులే చంపివేస్తున్నారని ఆరోపించాడు. కృత్రిమ స్టోన్ ఉత్పత్తులు రావటంతో గ్రానైటీ-రంగం మరింత సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. గ్రానైట్ పరిశ్రమల ద్వారా కరెంట్, డీజిల్ జీవస్టీ దార్జీలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నామన్నారు. నెలవారీగా కరెంటిపిల్లులు 120 కేవీకి రూ.50వేల వరకు వెల్లిస్తున్నట్లు- తెలిపాడు. ప్రభుత్వరంగంలో ఏ నిర్మాణం చేసినా గ్రానైట్ వాడాలనే నిబంధన తీసుకురావాలని కోరారు.




# ఖరీఫ్ 2025-26 సీజన్‌కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి
- నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు పంటను విక్రయించాలి



**ఖమ్మం, ఆగస్టు 19 (అక్షరం న్యూస్):**
భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్‌కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ. 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ. 8110, మధ్య రకం (24.5- 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు- చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ
-ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 19 (అక్షరం న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలల్లోనీ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు కట్టు-దిట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలని అన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు సెలవు మంజూరు అంశంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్.ఆర్.ఎస్. ఉన్న 5 మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్.ఆర్.ఎస్. అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాంరెడ్డి, ఇతర సభ్యుల నిరసనలతో..తెలంగాణకు యూరియా కేటాయింపులపై కేంద్రంలో కదలిక



**ఖమ్మం, ఆగస్టు 19 (అక్షరం న్యూస్):**
ఢిల్లీ తెలంగాణ రాష్ట్రానికి యూరియా నిల్వల సరఫరాలో అన్యాయం జరుగుతోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇతర తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రాతో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తులతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఈ క్రమంలో తాజాగా.. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఇతర సభ్యులు కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ. నడ్డాను కలిసి.. తెలంగాణలో ఎరువులు అందక రైతులు ఇబ్బంది పడుతున్న తీరును వివరించగా.. స్పందించి 62,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందులో 14 వేల మెట్రిక్ టన్నులు వెంటనే పంపించామని.. ఒకటి రెండ్రో జుల్లో తెలంగాణకు చేరుతాయని, ఆ తర్వాత మిగతా నిల్వలు పంపిస్తామని స్పష్టం చేశారు.

# నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి...

**ఖమ్మం, ఆగస్టు 19 (అక్షరం న్యూస్):**
నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై మంగళవారం సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వానాకాలం 2024-25 పంటకు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు ప్రభుత్వం నెల రోజులపాటు- పొడిగించిందని సెప్టెంబర్ 12 వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 14 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సీజన్ సంబంధించి లక్షా 98 వేల 69 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు లక్షా 69 వేల 549 మెట్రిక్ టన్నులు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశారని, పెండింగ్ 28 వేల 520 మెట్రిక్ టన్నులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మార్పులు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్‌రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

### ము.కా.స రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రావు.



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 19 అక్షరం న్యూస్‌బీ**

రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి జిల్లా సభ్యత్వ నమోదును పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాద్యునిగా, అమెరిశెట్టి రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాద్యునిగా, మచ్చకుర్తి చంద్రమౌళి పటేల్ పెద్దపల్లి నియోజకవర్గం బాద్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. సమావేశములో ఆకుల కిరణ్ పటేల్, బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు, దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, వున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను, నూతనంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన నాయకులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

# డ్రగ్స్ పై అవగాహన సదస్సు



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),ఆగష్టు 19, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కాలేజ్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హాజరైన సుల్తానాబాద్ ఎస్సై వేణుగోపాల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని, ఎవరైనా డ్రగ్స్ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు కనబడితే వెంటనే సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు.సోషల్ వర్కర్ వంగల శ్యామల మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత తమ శక్తిని యుక్తిని కోల్పోతున్నారని,డ్రగ్స్ వాడకాన్ని అరికట్టాలని పిలుపు నిచ్చారు. మరో సోషల్ వర్కర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేసు వర్కర్ కల్పన, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల శ్రీవాణి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బాలు, అధ్యాపకు బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మరుగుదొడ్ల ఆవరణలో ప్రత్యేక పారిశుధ్య పనులు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ప్రశాంత్ నగర్ లోని ప్రజా మరుగు దొడ్ల ఆవరణ లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు, ఫైవ్ ఇంక్ లైన్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై పై అవగాహన కల్పించారు . పారిశుధ్యం పై మరింత అవగాహన పెంపొంది%శీ%చడానికి వాల్ పెయింటింగ్స్ చిత్రించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ శ్వేత , వార్డు అధికారులు , జవాన్లు , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు

# యూరియా అధికంగా వాడటం ప్రమాదకరం

### .... జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

### యూరియా బస్తాలు నిల్వ ఉండటం వల్ల నత్రజని పోషకం ఆవిరైపోతుంది

### మీడియా వాడకం లో మెలుకులపై పత్రిక ప్రక్కన విడుదల చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 19 అక్షరం న్యూస్**

యూరియా అధికంగా వాడటం ప్రమాదకరమని, యూరియా నిల్వ ఉంచరాదని, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులకు కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

యూరియా బస్తాలను ముందస్తుగా కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ఎరువు గాలిలో కలసిపోయే స్వభావం వలన దానిలో గల నత్రజని పోషకం అవిరైపోతుందని అట్టి బస్తాలను వాడినప్పుడు మొక్కకు నత్రజని పోషకం సరిగా అందక దిగుబడులు బాగా తగ్గిపోతాయని అన్నారు 45 కిలోల యూరియా బస్తాలో 20 కిలోల నత్రజని. పోషకం ఉంటుందని, బస్తాలు ముందస్తుగా కొన్ని నిల్వ చేసుకుంటే ఈ 20 కిలోలు నత్రజని పోషకం ఆవిరి అయిపోతాయని అన్నారు.యూరియా బస్తాలు ఇండ్లలో నిల్వ చేసుకుంటే గాల్లో కలిసి పోతున్నప్పుడు, ఘాటైన ప్రమాదకరమైన విషవాయువు విడుదలవుతుందని, దీని వలన ముక్కు మంట, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఇతర శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రస్తుత డోసు ఎంత అవసరం ఉందో అంత మేరకే యూరియా కొనుగోలు చేసి వాడుకోవాలని, ముందస్తుగా కొని నిల్వ చేసుకొని డబ్బులు వృధా, మీ ఆరోగ్యాన్ని పాడు



చేసుకోవద్దని అన్నారు.

యూరియాను ఒకేసారి పెద్ద మొత్తంలో అంటే ఎకరానికి ఒక బస్తా చొప్పున ఒకేసారి వేస్తే, మొక్క విపరీతంగా ముదిరాకు పచ్చలోకి వచ్చి, చీడ పీడలను ఆకర్షిస్తుందని, పంట కాలం, సాగు ఖర్చు పెరిగిపోతుందని, పూత ఖాతా, పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు.

వరి పొలంలో యూరియా వేసినప్పుడల్లా 15 లేదా 20 కిలోల యూరియాను పొడి ఇసుకలో కలిపి పంటకు సమంగా వేసుకోవాలి. అట్లా 15 రోజులకు ఓసారి చెప్పున 4 దఫాలు వేసుకోవాలని, చివరి దశలో యూరియా తో పాటు ఒక 20 కిలోల పొటాష్ కలిపి వేసుకుంటే సరిపోతుందని అన్నారు. యూరియా పంటకు ఎంత మంచి చేస్తుందో అధికంగా వాడితే అంతకంటే ప్రమాదకర మైందని రైతులు తెలుసు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా జరిగిన బొందిలి కులస్తుల తీజ్ మాత ఉత్సవ వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం-గోదావరిఖని పట్టణంలో బొందిలి కులస్తులు ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే తీజ్ మాత ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.రాఖీ పౌర్ణమి రోజున ప్రారంభమయ్యే ఈ ఉత్సవంలో వెదురు బుట్టలో ఎర్ర మట్టి నింపి, అందులో నవధాన్యాలు వేస్తారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ నీళ్ళు జల్లుతూ తీజ్ మాతకు ప్రత్యేక పూజలు చేస్తారు. మొక్కలు పెరిగే కొద్దీ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, సంపద, శ్రేయస్సులు కలుగుతాయని నమ్మకం. ముఖ్యంగా, ఈ ఉత్సవాన్ని ఆచరించే అమ్మాయిలకు మంచి వరుడు లభిస్తాడనే విశ్వాసం ఉంది.తొమ్మిదవ రోజు మొక్కలను దేవాలయంలో భగవంతునికి సమర్పించి, అనంతరం గంగాజలంలో కలిపే ఆచారం ఉంది. పెద్దలకు మొక్కలు ఇచ్చి పాదనమస్కారం చేసి ఆశీర్వాదాలు పొందుతారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచుకొని ఉత్సవాన్ని ముగిస్తారు.ఈ కార్యక్రమంలో బైసా జయసింగ్ లక్ష్మీబాయి, బైసా ప్రతాప్ సింగ్, బైసా లక్ష్మణ్ సింగ్, బైసా శంకర్ సింగ్ లక్ష్మీబాయి, బట్టి కిషన్ సింగ్ జ్యోతిబాయి, బట్టి కిషన్ సింగ్ గంగాభాయ్, భైసా భగవత్ సింగ్, బైసా పవన్ సింగ్, శ్యాంసింగ్, బట్టి భరత్ సింగ్, జల ప్రదీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.తీజ్ మాత ఉత్సవం సందర్భంగా బొందిలి కులస్తులు ఐక్యంగా చేరి కులపరమైన సంప్రదాయాన్ని కొనసాగించడమే కాకుండా భక్తి, శ్రద్ధ, సాంప్రదాయ విలువలను కొత్తతరానికి పరిచయం చేస్తున్నారు.

# ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు అసోసియేషన్ ఫోటో భవన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ పెద్దల్లి ప్రకాష్ కేకు కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ ఒక ఫోటో 100 ప్రశ్నలకు సమాధానం, ఒక ఫోటో ఎన్నో మాట్లాడలేని అనుభూతి అని కొనియాడుతూ ఫోటోగ్రాఫర్లుగా ఉన్న మీరంతా ధన్యులని కొనియాడారు. అలాగే 24- 08- 25 ఆదివారం రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ డే ముగింపు వేడుకలు ఉంటాయని తెలియజేశారు.అనంతరం కేకు అందరికీ పంచుతూ మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు గూడూరు శ్యాంసుందర్, సంఘు సురేందర్, మహిళా ఫోటోగ్రాఫర్లు రెడ్డి రోజా రాణి,ఊట్ల లావణ్య, గుడ్డేల్లి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, కోడి రామకృష్ణ, నస్పూరి రమేష్, తిరుపతి, చిప్ప కుమారస్వామి, వేముల రమేష్, గడ్డం కుమారస్వామి, దాసరి రమేష్, రెడ్డి శ్యాంప్రసాద్ గడమల్ల రఘు, రౌతు రమేష్, నల్లి రాంబాబు, సౌత్ కారి చంద్రకాంత్, గూడూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన సిపి

### లియూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.,

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ.... చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. గౌరవ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్క్?ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24ఐ7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం



కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు. సీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సిపిఐ సీనియర్ నాయకులు గుండు సోమన్న కు ఘన నివాళి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 19/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి ధరన్న అనుచరుడు గుండు సోమన్న అకాల మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు.కేసముద్రంలో సోమన్న పార్దివ దేహానికి ఎర్ర జెండా కప్పి,పూల మాల వేసి నివాళి అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి.అనతరం వారు మాట్లాడుతూ అమరజీవి ధరన్న అనుచరులలో ఒకరు గుండు సోమన్న మన మధ్య లేకపోవడం బాధాకరం మని,వారు పార్టీకి చేసిన సేవలు మరవలేనిదని,స్థానిక భూస్వాములకు వెతిరేకంగా అనడు అమరజీవి ధరన్న నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి,వెట్టిచాకిరి విముక్తి కై అలుపెరుగని పోరాటాలు నిర్వహిచడం తో పాటు సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేసిన గొప్ప నాయకుడు సోమన్న అని అయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. గుండు సోమన్న అకాల మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారి అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది.అంతిమయాత్రలో పాల్గొన్న సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్, మంద భాస్కర్, కాసు సాయి చరణ్, కముటం ఉపేందర్, నల్ల మాస వీరస్వామి, పూజారి రవి, మడత నారాయణ, గుండెల కొమురయ్య, కొమ్ము నారాయణ, అందె గురవయ్య, జూకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇది నెల 29న ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులకు 61 సంవత్సరాల వయోపరిమితి పై ఏ ఎల్ సి దగ్గర చర్చలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కాంట్రాక్టు కార్మికుల రిటైర్మెంట్ వయో పరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని ఐఎన్టీయూసీ చేసిన ఫిర్యాదు మేరకు ఈనెల 29న చర్చలు జరగనున్నాయని రామగుండం రీజన్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ కన్స్ట్రక్షన్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బూమల్ల చందర్ తెలిపారు. ఈ మేరకు ఏఎల్సి నుంచి లేక అందిందని ఆయన తెలిపారు. ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో ఏ ఎల్ సి కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతున్నదని ఆయన గుర్తు చేశారు.కార్మికులు 40 ఏళ్లు దాటిన తర్వాత మెడికల్ కారణాలు చూపుతూ సర్వీసు నుంచి తప్పించాలని సూచించడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా 60 సంవత్సరాలు పూర్తయిన తర్వాతే ఉద్యోగం నుంచి తప్పిస్తుండగా, డిపెండెంట్‌ను పెట్టే సమయంలో గేటు పాస్ సమస్యలు మరింత కష్టాలు కలిగిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో 61 ఏళ్ల వరకు సర్వీసు కొనసాగించాలని యూనియన్ విజ్ఞప్తి మేరకు మంచిర్యాల ఏఎల్సీ, ఎన్టిపిసి యాజమాన్యం మరియు కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి, ఈనెల 29న సాయంత్రం ఏఎల్సీ కార్యాలయంలో చర్చా సమావేశం ఏర్పాటు చేసినట్లు భూ మల్ల చందర్ వెల్లడించారు.

## నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపేదే ఫోటో

**– జిల్లా జాయింట్ సెక్రెటరీ జ్యోతుల ప్రవీణ్ కుమార్**

**-రామగిరిలో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దే వేడుకలు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 19 అక్షరం న్యూస్:**
చరిత్రను సజీవంగా నిలిపి నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపేదే ఫోటో అని పెద్దపెల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ జ్యోతుల ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఫోటోగ్రఫీ ప్రాధాన్యం గురించి ప్రవీణ్ మాట్లాడుతూ ఒక ఫోటో వంద ప్రశ్నలకు సమాధానం చెబుతుందని, చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమేనని, ఎన్నో అనుభూతులను వ్యక్తం చేసే మాధ్యమం ఫోటోగ్రఫీ అని వక్తలు పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లుగా సేవలందిస్తున్న ప్రతి ఒక్కరూ ధన్యులమని భావిస్తూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాంసాని మహేష్, కోశాధికారి ఒజ్జె ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఐలి కుమార్, జగన్, జంజర్ల సంతోష్, బైరి రాజబాబు, కోరకొప్పుల సంతోష్, కొండ్రా సంజీవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గుండు సోమయ్య మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

### ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగి

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 19/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం విలేజ్ కి చెందిన సిపిఐ నేత,రైతు సంఘం నాయకుడు గుండు సోమయ్య మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని ఎంసిపిఐ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి అన్నారు. కేసముద్రం విలేజ్ లో మంగళవారం గుండు సోమయ్య మృతదేహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గుండు సోమయ్య రైతు సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ప్రజా సమస్యలపై వామపక్ష ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించి అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని కొనియాడారు. ఆయన మృతి ఈ ప్రాంత వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు. సోమయ్య ఆశయాలను సాధించేందుకు వామపక్ష సోదరులు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట మండల పార్టీ నాయకులకు జాటోత్ బిచ్యానాయక్, దయ్యాల కుమార్, వాంకుడోతు మొగిలి, సపావత్ లింబానాయక్, నాగేల్లి రఘు, ఇరుప ప్రియాంక, ఉల్లి ప్రతాప్, ఉల్లి రాజేశ్వరరావు, కందుకూరి రమేష్, యుగెందర్ పాల్గొన్నారు.

# అన్నదాతల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నాం

**రైతు సంఘం నాయకులు.పోలాడి రామారావు.**

**కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 19/అక్షరం న్యూస్:**
రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు.
మంగళ వారం రోజున రైతు ప్రజా సంఘాల నాయకుల తో కలిసి నిర్వహించిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ వానా కాలం పంటలకు యూరియా వేయాల్సిన కీలక తరుణం లో వ్యవసాయ సహకార సంఘాలకు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు వస్తున్న యూరియా ఏమాత్రం సరిపోవడం లేదని డబ్బులు ఇచ్చి కొనుక్కొనే యూరియా కు కూడా ఇంత కొరత ఉంటే పంటల సాగు ఎలా సాధ్యమని, రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పట్ల రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఖరీఫ్ సీజన్లో దాదాపు పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం 5 లక్షల టన్నులు మాత్రమే కేంద్రం ఇవ్వగా ఇచ్చిన యూరియా నిల్వలను సైతం రైతులకు పంపిణీ చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవ్వడం తో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కి ధర్నాలు, రాస్తా రోకో ల తో నిరసనలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇచ్చే ఒకటి రెండు బస్తాల యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడి సొమ్మ సిల్లి హాహాకారాల తో ఆర్థ నాదాలు చేస్తుండటం పరిస్థితికి అద్దం పడుతుందని ఈ పరిస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి తక్షణమే రైతులకు సరిపడే విధంగా యూరియాను దిమతి చేసుకోవాలని లేని పక్షంలో అన్నదాతల తిరుగు బాటు తప్పదని 4 రోజుల్లో పరిష్కారం చూపక పోతే రైతుల తో కలిసి ప్రభుత్వాలను స్తంభింప జేస్తామని పోలాడి రామారావు హెచ్చరించారు.



# నీటిని వృధా చేయకండి..

## -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 19/అక్షరం న్యూస్:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ లు బిగించాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు దమ్మీలు బిగించుకోగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజుకు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వర్తక వ్యాపార సంఘం నాయకులు

### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఘన సన్మానం

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 19 అక్షరం న్యూస్‌బీ**
పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ స్థానిక పట్టణ వర్తక వ్యాపారుల సంఘం నాయకులు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు.
కమిషనర్ పుట్టినరోజు పురస్కరించుకొని పుష్పగుంచం అందించి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



## రైల్వే ఆర్యుబి నిర్మాణానికీ పరిశీలించిన ఆర్ అండ్ బి రైల్వే అధికారులు, మున్సిపల్ అధికారులు



**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 19/అక్షరం న్యూస్:-**
కేసముద్రం రైల్వే ఆర్ యు బి నిర్మాణం చేసే చోట ఇంజనీర్లు మ్యాప్ తో మంగళవారం పరిశీలన చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా నిర్మాణం పనులను ప్రారంభిచెందుకు రైల్వే సినియర్ సెక్షన్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఏఈ ప్రశాంత్ తో నిర్మాణం చేసే ప్లాను పరిశీలించి పనులను ప్రారభించునున్నట్లు తెలిపారు. ఇంతకు ముందు ఉన్న పాత గేట్ స్థానంలోనే ఆర్యుబి నిర్మాణం చేస్తారని,ట్రాక్ ఇరువైపులా 5 మీటర్ల వరకు గడ్డర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిదంగా అండర్ బ్రిడ్జ నిర్మాణాన్ని బట్టి ఇరువైపులా ( అంబేద్కర్, అమరవీరుల స్తూపం) సుమారు 50 మీటర్ల వరకు సైడ్ వాల్స్ ఏర్పాటు చేస్తారని తెలిపారు.సంబంధిత కాంట్రాక్టర్ అండర్ బ్రిడ్జ్ కోసం 10/10 ఫిట్ల గడ్డర్స్ ( బాక్స్ ) పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు వివరించారు.రెండు మూడు రోజుల అనంతరం ఉన్నతధికారులు కూడా పరిశీలనకు వచ్చే వీలుందని, వర్షాల నేపథ్యంలో రైల్వే ఆర్యుబి పనులు ఆలస్యం అయ్యాయని,వర్షాలు తగ్గు ముఖం పట్టగానే పనులను ప్రారంభించనున్నట్లు.ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు,మున్సిపల్ అధికారులు,వోలం శ్రీను పాల్గొన్నారు

## 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**-మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 19 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలో ఎస్ఎంఎమ్ 2025 పథకంలో భాగంగా సన్న చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు.అందులో భాగంగాబ్యాటరీ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం - 89 అందులో జనరల్ కేటగిరి లో - (73) ఎస్సీ కేటగిరిలో -15, ఎస్ టి కేటగిరీలో - 1, మరియు పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ మొత్తం - (18) జనరల్ కేటగిరి - 15, ఎస్సీ కేటగిరి - 3, రోటోవేటర్స్ మొత్తం - (5) జనరల్ కేటగిరి - 4, ఎస్సీ కేటగిరి - 1, సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1 ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి) మొత్తం- (5) జనరల్ కేటగిరి -4, ఎస్సీ కేటగిరి-1, బ్రష్ కట్టర్ మొత్తం (1) జనరల్ కేటగిరి - 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (1), స్ట్రా బెలర్ (1) అందుబాటు ఉన్నాయని తెలిపారు.వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత రైతు వేదికలో 28 ఆగస్టు 2025 లోపు కావాల్సిన పత్రాలు అందజేయాలని ఆయన కోరారు,కావల్సిన పత్రాలు:-అప్లికేషన్ ఫారం, 2 పాస్ సైజ్ ఫోటోలు, పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు,ట్రాక్టర్ సంబంధిత యాత్రలకు ర్ సి బుక్ జీరాక్స్, సన్న,చిన్న కారు రైతుల కేటగిరీలో దరఖాస్తు చేసుకునే రైతు సోదరులు ఫ్యామిలీ టోటల్ ల్యాండ్ హోల్డింగ్ సర్టిఫికెట్ జతచేయగలరా ని వ్యవసాయ అధికారి తెలిపారు.

## సొసైటీలోని యూరియా బస్తాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 19/అక్షరం న్యూస్ :-**

పిఎసిఎస్ కేసముద్రం సొసైటీకి కేసముద్రం పాయింట్ కు 222 యూరియా బస్తాలు, కల్వల పాయింట్ కు 222 బస్తాలు,మరియు పిఎసిఎస్ ధనసరి సొసైటీకి ఉప్పరిపల్లి పాయింట్ కు 222 బస్తాలు, పెనుగొండ పాయింట్ కు 222 బస్తాలు వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ, ప్రాథమిక సంఘం ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని రైతులకు పట్టాదార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కే. అనిల్ కుమార్,కేసముద్రం సొసైటీ మరియు ఉప్పరపల్లి సొసైటీ మరియు, కల్వల సొసైటీలను, మరియు కేసముద్రం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను,మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు, మరియు మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న,డిటి కేసముద్రం ఎర్రయ్య తో కలిసి పంపిణీ జరిగిన విధానము మరియు, గోదాము బ్యాలెన్స్ స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, పి ఓ ఎస్ మిషన్ బాలన్స్ లను తనిఖీ చేయడం జరిగింది. వారు రైతులతో ఇంటరాక్షన్ అయి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఈ వర్షాకాలం సీజన్లో కావలసిన యూరియా ను విడతల వారీగా తెప్పించి రైతులకు సరఫరా చేస్తామని,రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఎరువుల డీలర్లు ఎవరైనా, యూరియా ను అధిక ధరలకు విక్రాయించిన, ఉండి ఇవ్వక పోయిన,ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా నానో యూరియాను అలవాటు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య, కేసముద్రం స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీధర్ రాజ్, కర్ణాకర్, ఆ క్లస్టర్ ల వ్యవసాయ విస్తరణ అధికారులు, పిఎసిఎస్ సీఈఓ లు,పోలీస్ శాఖ సిబ్బంది,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ సందడి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 19/అక్షరం న్యూస్ :**

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేసముద్రం లో కొత్తగా చేరిన విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ వేడుకలో కళాశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు,నృత్యాలు,నాటికలు ప్రదర్శించి అందరినీ అలరించారు. సీనియర్ విద్యార్థులు కొత్తగా చేరిన వారికి స్నేహపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాకర్ ఎం డి రాజు మాట్లాడుతూ %-% "విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలతో మాత్రమే కాకుండా,ప్రతిభను ప్రదర్శించే వేదికలలో కూడా చురుకుగా పాల్గొనాలి. భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలవాలి" అని సూచించారు. ఇటీవల ప్రకటించిన ఫలితాలలో యూనివర్సిటీ ర్యాంకు సాధించిన ఉమా భార్గవిని ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ప్రత్యేకంగా సత్కరించారు. ఆమె కృషి, ప్రతిభను అందరికీ ఆదర్శంగా నిలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, యాదగిరి , సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, డాక్టర్ డి జి రమేష్, ఎస్ రవి,బి. మంజుల, కె రమాదేవి మరియు సీనియర్ విద్యార్థులు, కొత్తగా చేరిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

**-సి.ఐ సుబ్బారెడ్డి, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు.**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగష్టు 19, అక్షరం న్యూస్.**

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని సుల్తానాబాద్ సి.ఐ సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు అన్నారు, మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో కందుకూరి పద్మ ప్రకాష్ రావు పెద్దన్న,పెద్ద కుమారుడు అమెరికాలో ఉంటున్న సాయి నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజులకు సంబంధించి వికలాంగుల మధ్యలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు డాక్టర్ అయిల రమేష్ , ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య,బిరుదు కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు సామల హరికృష్ణ , కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ రాజ్ కుమార్, దేశెట్టి రమేష్, సత్యం , పరుశు రాములు. వికలాంగుల కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# అప్పుడు ఆనకట్టలు కట్టలే...
# ఇప్పుడు నీళ్లు అపుతలేరు...

- కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరంపై కాంగ్రెస్సోళ్లు విషం చిమ్ముతుండ్లు
- సుందిళ్ల గేట్లు ఎందుకు ఎత్తిండ్లో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలే
- లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు చేస్తాండ్లు
- ఈనాడు గోదారమ్మ గోడు కాంగ్రెస్సోళ్లకు కనబడుతలేదా
- సుందిళ్ల బరాజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 19 అక్షరం న్యూస్:**

40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరినదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన దుద్దిళ్ల కుటుంబం చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృథాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృథాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్దంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృథాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృథా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుంటే మంథని ఎమ్మెల్యే ఆయన అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని అన్నారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ సుందిళ్ల బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృథా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృథాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలోని హైస్కూల్స్‌కు చెస్ బోర్డుల బహుకరణ.



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 19/అక్షరం న్యూస్ :-కేసముద్రం మరియు ఇనుగుర్తి మండలాల విద్యార్థుల క్రీడా ప్రోత్సాహానికి అమెరికాలో నివాసముంటున్న వెంకటగిరి గ్రామానికి చెందిన ఎన్నారై గుజ్జ శ్రీనివాసరావు, ఆయన సతీమణి మంజుల దంపతులు విశేష సహకారం అందించారు. విద్యార్థుల ఆలోచనా శక్తి,మేధస్సు అభివృద్ధి కోసం మండలంలోని 14 ప్రభుత్వ హైస్కూల్స్‌కి ఒక్కొక్క పాఠశాలకు 6 చొప్పున చెస్ బోర్డులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,బండారు నరేందర్, ధన్నసరి సింగిల్ విండో చైర్మన్ మర్రి రంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బిఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, గుగులోత్ వీరునాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలా పేర్కొన్నారు. అమెరికాలో నివసిస్తూ స్వగ్రామ విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో ముందుకు వస్తున్న గుజ్జ శ్రీనివాసరావు, మంజుల దంపతులు నిజమైన ఆదర్శ దాతలు అన్నారు. చెస్ ఆట విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని, వ్యూహాత్మక ఆలోచనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది అని దాత అభిప్రాయపడ్డారు. స్వగ్రామ విద్యా అభివృద్ధికి అంకితభావంతో చేసిన గుజ్జ శ్రీనివాసరావు, మంజుల దంపతుల సహకారం కేసముద్రం మండల విద్యా రంగంలో చిరస్మరణీయంగా నిలుస్తుందని అందరూ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అమినాపురం గ్రామంలో అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో
# కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 19/ అక్షరం న్యూస్ :-**



కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతుల సంక్షేమం కోసం పాటుపడుతూ రైతులు పండించిన సన్నధాన్యాన్ని 500 రూపాయలు బోనస్, మద్దతు ధరలతో కొనుగోలు చేసి మరలా వాటిని బియ్యంగా మార్చి డీలర్ల ద్వారా సన్నబియాన్ని ప్రజలకు, ఎస్సీ,బీసీ మైనార్టీ గురుకులాలకు సన్న బియ్యం అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే బృహత్తర కార్యక్రమాలు చేపడుతూ, రైతు భరోసా నిధులను రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 9 రోజులలో 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన ఘన చరిత్ర కలిగినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ, గత మూడు రోజుల నుండి ఈ నియోజకవర్గంలో యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందుతూ కొన్ని పక్షాలు ధర్నాలు చేయడం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం దీనికి కారణమైన కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఖరీఫ్ సీజన్లో 9.80 లక్షల టన్నుల యూరియాను సరఫరా ఏప్రిల్ ,మే ,జూన్, జూలై ,ఆగస్టు నెలల వారి కోట పంపిణీ చేయకుండా దానిలో కోత విధించి. ఈ రాష్ట్రంలో రైతాంగం కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నదని కక్ష సాధింపు చర్యలో భాగంగానే సరఫరా చేయకుండా కేవలం 5.32 లక్షల టన్నులను మాత్రమే యూరియా సరఫరా చేసినారు. దీనివల్ల కాంగ్రెస్ పార్టీపై రైతుల కు చెడు అభిప్రాయం రావాలనే దురుద్దేశం వారి లక్ష్యం కానీ మహబూబాబాధ్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ యూరియా కొరత గురించి ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి గిరిజన ప్రాంతం కాబట్టి ఎక్కువ కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా మన మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,పార్లమెంటు లో తెలంగాణలలో యూరియా కొరత గురించి మిగతా కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో కలిసి ధర్నా చేయడం జరిగింది. వెంటనే తెలంగాణకు రావలసిన యూరియా కేటాయింపులు కేటాయించి సరఫరా చేయవలసిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాయడమే కాకుండా ప్రత్యక్షంగా మంత్రులను కలిసి యూరియా కేటాయించవలసిందిగా కోరినా కూడా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం వివక్ష చాటింది. వెంటనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారంగా యూరియాను సరఫరా చేయవలసిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ బానోత్ బద్రు నాయక్,మండల ఉపాధ్యక్షులు కళ్లెం. శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, యార. సాగర్, లాకావత్ బాలు, కాసు సతీష్ పాల్గొన్నారు.


# బిజినెస్

## లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు




ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 93 పాయింట్ల లాభంతో 62,942 దగ్గర ట్రేడవుతోంది. నిఫ్టీ 25 పాయింట్ల లాభంతో 18,660 వద్ద కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.47 దగ్గర ప్రారంభమైంది. సెన్సెక్స్ 30 సూచీలో టైటన్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, ఎంఅండ్‌ఎం, సన్‌ఫార్మా, హెచ్‌యూఎల్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. అమెరికా మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. ఐరోపా మార్కెట్లు ఫ్లాట్‌గా స్థిరపడ్డాయి. ఆసియా-పసిఫిక్ సూచీలు నేడు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 0.4 శాతం తగ్గి 76.65 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు గురువారం రూ.212.40 కోట్లు విలువ చేసే భారత ఈక్విటీలను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.405.01 కోట్లు విలువ చేసే షేర్లను విక్రయించారు. తాన్లా ప్లాట్‌ఫామ్స్, అమెరికాలోని ట్విలియో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న వాల్యూఫస్ట్ డిజిటల్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ (వాల్యూఫస్ట్)ను సొంతం చేసుకోనుంది. రక్షణ ఉత్పత్తుల రంగానికి చెందిన హైదరాబాద్ కంపెనీ జెన్ టెక్నాలజీస్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి కొత్తగా రూ.202 కోట్ల విలువైన ఆర్డర్ లభించింది. ఇన్‌స్టెంట్ కాఫీ పొడిని ఉత్పత్తి చేసే సంస్థ అయిన సీసీఎల్ ప్రొడక్ట్స్ (ఇండియా) లిమిటెడ్, స్వీడన్ కేంద్రంగా పనిచేసే కాఫీ రోస్టర్స్ లాఫ్‌బర్గ్స్ గ్రూపు నుంచి 6 కాఫీ బ్రాండ్లు కొనుగోలు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయా కంపెనీల స్టాక్స్‌పై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది.

# కీలక వడ్డీరేట్లు యథాతథమే



ముంబయి: విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక రేట్లను యథాతథంగా కొనసాగించింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎస్‌ఎఫ్, బ్యాంక్ రేట్ సైతం 6.75 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమివ్వాల్సిన అవసరం ఉందనే భావనతోనే కీలక రేట్లలో ఆర్‌బీఐ మార్పులు చేయక పోవచ్చునని గతకొంత కాలంగా విశ్లేషణలు వెలువడుతున్న విషయం తెలిసిందే. గత ఏప్రిల్ సమావేశంలో రెపో రేటు ను ఎలాంటి మార్పు చేయకుండా 6.5 శాతంగా కొనసాగించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు 2022 మే నుంచి వరుసగా ఆరు దఫాల్లో రెపో రేటును 250 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ పెంచింది. కీలక రేట్లపై నిర్ణయాన్ని తీసుకునేందుకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను ఆర్‌బీఐ పరిగణనలోకి తీసుకుంటుంది. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 18 నెలల కనిష్ఠమైన 4.7 శాతానికి దిగివచ్చిన విషయం తెలిసిందే. సర్దుబాటు విధాన వైఖరి ఉపసంహరణను కొనసాగించాలని పరపతి కమిటీ నిర్ణయించినట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్యోల్బణ తీరుతెన్నులపై నిశిత, నిరంతర నిఘా కచ్చితంగా అవసరమని అభిప్రాయపడ్డారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించే అవకాశం ఉందని అంచనా వేశారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఎంపీసీ ఎప్పటికప్పుడు కావాల్సిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేశీయంగా పుంజుకుంటున్న గిరాకీ వృద్ధికి ఊతమిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ గిరాకీ క్రమంగా పుంజుకుంటోందన్నారు. 595.1 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఖజానాలో ఉన్నాయని వెల్లడించారు. ఇప్పటి వరకు ఆర్‌బీఐ తీసుకున్న ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలు సత్ఫలితాలిస్తున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. నాలుగో త్రైమాసికంలో ప్రస్తుత ఖాతా లోటు మరింత దిగొస్తుందని అంచనా వేశారు. జనవరి నుంచి రూపాయి మారకం విలువ స్థిరంగా కొనసాగుతోందని తెలిపారు. నాన్-రెసిడెంట్ డిపాజిట్లు వార్షిక ప్రాతిపదికన 2022-23లో 3.2 బిలియన్ డాలర్ల నుంచి 8 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు వెల్లడించారు.

**ద్రవ్యోల్బణ అంచనాలు..**

ద్రవ్యోల్బణం ప్రస్తుతం ఆర్‌బీఐ లక్ష్యిత పరిధి అయిన 4 శాతం ఎగువనే ఉందని శక్తికాంత దాస్ తెలిపారు. ఈ ఏడాది మొత్తం అది అలాగే కొనసాగుతుందని అంచనా వేశారు. ఈ ఆర్థిక సంవత్సర ద్రవ్యోల్బణం అంచనాను 5.2 శాతం నుంచి 5.1 శాతానికి తగ్గించారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 4.6%, రెండో త్రైమాసికంలో 5.2%, మూడో త్రైమాసికంలో 5.4%, నాలుగో త్రైమాసికంలో 5.2 శాతంగా అంచనా వేశారు. వృద్ధి ఇలా.. ఈ ఆర్థిక సంవత్సరం వృద్ధిరేటును గత అంచనాలను అనుగుణంగా 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగించాలని ఎంపీసీ నిర్ణయించినట్లు దాస్ తెలిపారు. వృద్ధిరేటు తొలి త్రైమాసికంలో 8%, రెండో త్రైమాసికంలో 6.5%, మూడో త్రైమాసికంలో 6%, నాలుగో త్రైమాసికంలో 5.7 శాతంగా అంచనా వేశారు.

**హోంలోన్‌లకు అనువైన సమయమేనా?**

వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించిన నేపథ్యంలో తొలిసారి హోంలోన్ తీసుకునేవారికి పరిస్థితులు ఇప్పుడు అనుకూలంగా ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ప్రస్తుతానికి చాలా బ్యాంకుల్లో వడ్డీరేట్లు సింగిల్ డిజిట్లలోనే కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుతం గృహరుణ వడ్డీరేట్లు మెజారిటీ బ్యాంకుల్లో 8.7-9.75 శాతం మధ్య ఉన్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్‌బీఐ రేట్లను పెంచితే వడ్డీరేట్లు డబుల్ డిజిట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేశారు. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థల్లో నిరంతర అనిశ్చితులు కొనసాగుతున్నాయని దాస్ తెలిపారు. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై కూడా ఉంటుందని చెప్పారు. అదే జరిగితే ఆర్‌బీఐ అందుకనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ పరపతి విధాన సమీక్షల్లో రేట్ల పెంపును కొట్టిపారేయలేమని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## చిట్టి మనసుల్లో కలతలొద్దంటే..



కమలకు ఇద్దరు పిల్లలు పుట్టారనే సంతోషం నాలుగేళ్లకే ఆవిరైపోయింది. ఒకరి బొమ్మలు మరొకరితో పంచుకోకపోవడం, ఇద్దరూ ఎదుటివారిపై అసూయతో నిత్యం గొడవపడటం, నువ్వెందుకు వచ్చావ్..అనే స్థాయికి చేరింది వారి ప్రవర్తన. దీన్ని మొగ్గలోనే తుంచాలంటున్నారు నిపుణులు. వారిమధ్య బాల్యం నుంచే ప్రేమానుబంధాల్ని పెంచాలంటున్నారు. మొదటి బిడ్డను తల్లిదండ్రులు అపురూపంగా చూసుకుంటూ అడిగిందల్లా అందించి ప్రేమను పంచుతారు. అమ్మానాన్న ప్రేమ మొత్తం తనదే అనే భావనలో వారు పెరుగుతారు. అకస్మాత్తుగా తనకు, తల్లిదండ్రులకు మధ్య వచ్చిన మరొకరిని ప్రేమించలేరు. అలాకాకుండా రెండోసారి గర్భందాల్చినప్పుడు మొదటి సంతానాన్ని తల్లి మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలి. త్వరలో తమ్ముడు లేదా చెల్లి పుడతారనీ, ప్రేమగా చూసుకోవాలనీ చెప్పాలి. తమ కుటుంబంలోకి రాబోతున్న పాపాయిని అందరం ప్రేమించాలనే అవగాహన కలిగించాలి. అయితే అప్పుడే పుట్టిన పాపాయిని తల్లి అపురూపంగా చూసుకోవడం, తనదనుకున్న ఆ ఒడిలో మరొకరుండటం మొదటి బిడ్డ తేలికగా తీసుకోవడం కష్టం. తన మనసునిండా అసూయ, కోపం, బాధ నిండుతాయి. ఒంటరితనానికి గురవుతారు. ఆ సమయంలోనే జాగ్రత్తగా ఆ పసి మనసుని సమన్వయం చేయాలి. బుజ్జాయిని జాగ్రత్తగా చూసుకోవాలనే అవగాహన కలిగించాలి.

**పంచుకోవడం..**

తల్లిదండ్రులు ఇద్దరినీ సమానంగా చూడాలి. అలాకాకుండా చిన్నవాళ్లను దగ్గరకు తీసుకొని పెద్దపిల్లలపై కోపాన్ని ప్రదర్శించకూడదు. ఇలా చేస్తే వారి మనసులో ఎదుటివారిపై ద్వేషం పెరిగే ప్రమాదం ఉంది. తమ బొమ్మలు, వస్తువులు, కథల పుస్తకాలను వారితో పంచుకోవడానికి ఇష్టపడరు. రెండో సంతానం పుట్టడం వల్లే తనకు చెందాల్సినవన్నీ అవతల వారికీ చేరుతున్నాయనే ఆలోచన పెద్దవాళ్లలో మొదలవుతుంది. తల్లిదండ్రులు ఇద్దరినీ దగ్గరకు తీసుకోవడం, సమానంగా బొమ్మలు కొనివ్వడం, ప్రేమగా కథలు చెప్పడం, ఒకరితో మరొకరిని పోల్చకుండా మాట్లాడటం వంటివన్నీ తోబుట్టువుల మధ్య ప్రేమను చిగురించేలా చేస్తాయి.

## కండిషనర్ ఇలా కూడా!

కొన్ని ఉత్పత్తులు గడువు దాటితే ఏం చేయాలో తెలియదు. దీంతో చెత్తబుట్ట పాలు చేస్తాం. అలాంటి వాటిల్లో కండిషనర్ ఒకటి. కానీ దీన్ని ఎన్నో రకాలుగా తిరిగి ఉపయోగించుకోవచ్చని తెలుసా? పొడిబారిన పాదాలు, పగుళ్లా? రాత్రిపూట ఈ కండిషనర్ రాసి మృదువుగా మర్దనా చేయండి. తడి ఆరాక సాక్సులు వేసుకొని పడుకొంటే సరి. ఓ వారం ఇలా చేస్తే పాదాల చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు.. పగుళ్లూ తగ్గుతాయి. దీన్ని చేతివేళ్ల సంరక్షణకీ ఉపయోగించొచ్చు. వేళ్లు అందంగా కనిపించడానికి క్యుటికల్స్, గోళ్లు తొలగిస్తుంటాం కదా! దానికి 5 నిమిషాల ముందు కండిషనర్ పట్టించి, మృదువుగా మర్దనా చేయండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసి మానిక్యూర్ చేసుకుంటే సరి. పని తేలిక అవుతుంది. బిగుతుగా అయిన గాజులు, ఉంగరాలను తీయడానికి సబ్బు నురగను ఉపయోగిస్తాం కదా! పాత కండిషనర్‌ని వాడినా పని తేలిక అవుతుంది. గట్టిగా మారిన గడియలు, సరిగా పనిచేయని జిప్‌లకి దీన్ని రాయండి. తిరిగి గాడిలో పడతాయి. కళ తప్పిన చెప్పులు, బూట్లను ఈ కండిషనర్‌లో ముంచిన వస్త్రంతో తుడిచి చూడండి. తిరిగి మెరవడమే కాదు.. త్వరగా లెదర్ పాడవదు కూడా. దీంతో స్టవ్, ట్యాపులు, సింకు వంటివీ శుభ్రం చేయొచ్చు.



పిల్లల పెయింట్ బ్రష్‌లు ఒక్కోసారి గట్టి పడి పనికిరాకుండా పోతాయి. వాటిని ఈ కండిషనర్ కలిపిన గోరువెచ్చని నీటిలో నానబెట్టి చూడండి. తిరిగి ఎంచక్కా వాడుకోవచ్చు.

## పేను కొరుకు సమస్యకు వెల్లుల్లి



కొంత మంది మహిళల్లో పోషకాహార లోపం, కాలుష్యం కారణంగా జుట్టు పల్చబడుతుంది. కొందరిలో పేను కొరుకు సమస్య ఉంటుంది. వీటికి ఇంట్లో దొరికే పదార్థాలతోనే చెక్ చెప్పొచ్చు అంటున్నారు నిపుణులు...బంగాళదుంప, వెల్లుల్లి... పేను కొరికి, జుట్టు పలుచపడిన చోట బంగాళాదుంప, వెల్లుల్లి రసం మిశ్రమాన్ని దూదితో రుద్దాలి. చివరిగా కాఫీపొడి, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని రాసి ఆరాక కడిగేయాలి. ఇలా వారానికి నాలుగు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

ఒత్తైన జుట్టు కోసం...ఒక కప్పు ఆలివ్ లేదా కొబ్బరి నూనెలో పది వెల్లుల్లి రెబ్బలు బరకగా దంచి వేయాలి. దీనిని ఐదునిమిషాలు మరిగించి చల్లారిన తర్వాత తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికోసారి చేస్తే కురులు నల్లగా ఒత్తుగా పెరుగుతాయి. వెల్లుల్లిలో ఉండే బి1, బి2, యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గిస్తాయి. చుండ్రు నివారణకు... రెండు ఉల్లిపాయలు, నాలుగు వెల్లుల్లి రెబ్బలు, ఒక స్పూన్ మెంతులను మిక్సీ పట్టాలి. దాన్ని కప్పు కొబ్బరి నూనెలో వేసి ఐదు నిమిషాలు స్టౌ పై పెట్టి మరిగించాలి. చుండ్రు నివారణకు, పొడవైన కురుల కోసం దీనిని వారానికి రెండుసార్లు రాస్తే సరి.

## వ్యవసాయ బావిలో దూకి యువకుడి ఆత్మహత్య

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 19/అక్షరం న్యూస్:



జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన హమాలి శివకుమార్ (25) వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే శివకుమార్ మద్యానికి బానిసై ప్రతిరోజు తాగి ఇంటికి వచ్చి గొడవ పడేవాడని, సోమవారం రోజున కూడా మద్యం తాగి ఇంటికి రాగా తల్లి లత మందలించగా ఇంటి నుండి బయటకు వెళ్లి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లి లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 18(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన ఊరకొండ లక్ష్మణ్ జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన గుంపుల గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం గుంపుల గ్రామానికి చెందిన ఉరకొండ లక్ష్మణ్ కులం మున్నూరు కాపు అనే వ్యక్తికి 8 సంవత్సరాల క్రితం హైదరాబాదులో ప్రమాదవశాత్తు ఓ ప్రమాదంలో అనారోగ్యానికి గురై దీనివలన భార్య విడాకులు ఇచ్చిందని అతనికి సంతానం లేదు పోత్కపల్లి పెట్రోల్ బంకు లో నైట్ డ్యూటీ చేసేవాడు మద్యానికి బానిసై ఫిర్యాదురాలు తల్లి ఎందుకు మద్యం తాగుతున్నవని మందలించడంతో కోపంతో తల్లి వంటగదిలో ఉండగా మృతుడు వేరే రూమ్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నా డు మృతుడు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు

## భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్**



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 19/అక్షరం న్యూస్:-

మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. మండలంలోని సిరిసేడు గ్రామంలో మహిళా రైతు కూలీలతో మాట్లాడుతూ మండలంలో ఎడతెరి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు నిండి ప్రమాద స్థాయికి చేరుతాయని ప్రజలందరూ వర్షాలను దృష్టిలో చెరువులు, కుంటలు, చెక్ డాం దగ్గరకు రైతులు, రైతు కూలీలు ఎవరు కూడా వెళ్లకూడదని, వర్షం పడుతున్న సమయంలో బావుల దగ్గర కరెంటు స్తంభాలకు, మోటార్లకు, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని ఎస్సై రైతులకు సూచించారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో యువకులు ఎవరు కూడా బెట్టింగ్ యాప్ వాడకుండా దూరంగా ఉండేవిధంగా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు చూడాలని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయని తల్లిదండ్రులు యువత విషయంలో జాగ్రత్త వహించాలని ఎస్సై సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-డాక్టర్ కార్తీక్**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 19/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగంపేట గ్రామములో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత శు భ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు వ్యాధి పైన అవగాహన కల్పించారు. 13 సంవత్సరాల పైబడిన మహిళలందరూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి మంగళవారం , శుక్రవారం రోజున ఆరోగ్య మహిళా క్యాంపు నిర్వహిస్తున్నామని ఆ యొక్క క్యాప్ కు వచ్చి పరీక్షలు చేపించుకోవాలని డాక్టర్ కార్తీక్ అన్నారు. ఈ వైద్య శిబిరంలో 41 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. నలుగురు జ్వర పీడితులను గుర్తించి వారి రక్త పూతల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించినట్లు డాక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమములో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రామక్రిష్ణ ల్యాబ్ టెక్నీషియన్ నరేందర్, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు శ్రీముఖి, తిరుమల,నాగంపేట కార్యదర్శి అంకుస్,కారోబార్ రమేష్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

### గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 19 ఆగస్టు / అక్షరం న్యూస్: జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in/ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సోమవారం తెలిపారు.పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.



గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.

మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.

మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.

అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# ఫోటోలు తీయడంలో మాస్టర్ ఫోటో స్టూడియో మహా అద్భుతం



### ఎలాంటి ఫోటో కైనా అవార్డు రావాల్సిందే

### మంత్రి పొంగులేటి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఇరుకుల్ల వీరేశం మాస్టర్ ఫోటో స్టూడియో




ఓదెల /పెద్దపల్లి ఆగస్ట్ 18(అక్షరం న్యూస్) ప్రపంచ ఫోటోగ్రాఫ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఇరుకుల వీరేశం మాస్టర్ ఫోటో స్టూడియో పోత్కపల్లిఈ మధ్యలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినరైతు భరోసా యువ వికాసం ఫోటోలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు కార్యక్రమంలో ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఇరుకుల్ల వీరేశం తీసిన ఫోటోలకు అవార్డులు అందజేశారు

ఒక యువకుడిలో సరదాగా ప్రారంభమైన ఫోటోగ్రఫీ హాబి సొంత నైపుణ్యంతో ప్రొఫెషనల్ గా మారి జీవనాధారంగా నిలిచింది. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీని హాబీగా ప్రారంభించి స్వంత నైపుణ్యంతో అనేక సుందర ఛాయాచిత్రాలను సృష్టించి వివిధ్ ఫోటోగ్రఫీ పోటీలకు పంపించి ఎన్నో అవార్డులను గెలుచుకున్నాడు. అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సైతం కైవసం చేసుకున్నారు.

2022 లో ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్) వారు అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా ఇందులో 27 దేశాలు పాల్గొన్నాయి. భారతదేశం తరపున ఈ పోటీలో ఆన్ లైన్ లో పాల్గొన్న ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో ప్రింట్ కలర్ విభాగంలో 8 అవార్డులను సాధించారు. 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏదో ఒక అవార్డును సాధించారు.

ఫోటోగ్రఫీని ప్రాణంగా భావించే వీరేశం, గిరిజనుల అందాలను చిత్రీకరించడానికి అరకులోయ, ఒడిస్సా, వినాయక నిమజ్జనం దృశ్యాల కోసం మహారాష్ట్ర, హిమాలయాల సౌందర్యం ఒడిసి పట్టడానికి జమ్మూ కాశ్మీర్ లాంటి వైవిధ్య భరితమైన ఎన్నో ప్రాంతాలను సొంత డబ్బులు వెచ్చించి అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి పర్యటించారు. అక్కడి అందాలను తన కెమెరాల్లో బంధించి ఎన్నో విలువైన ఛాయాచిత్రాలను ఆవిష్కరించారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరుకుల్ల వీరేశం కు కేటగిరి రాజీవ్ యువ వికాసంలో తృతీయ బహుమతి మరియు కేటగిరి రైతు భరోసా లో కన్సోలేషన్ బహుమతి లభించాయి.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను పోటీ నిర్వహించగా అందులో రాజీవ్ యువ వికాసం ఫోటోకు తృథియ బహుమతి %ഥ% రైతు భరోసా ఫోటోలు ఎంపిక చేశారు.

ఈ బహుమతిని మంగళవారం హైదరాబాదులోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హొటల్ లో సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీరేశం అవార్డు అందుకున్నారు.

గ్రామీణ నేపథ్యం కలిగిన వీరేశం.. సునిశిత దృష్టితో ప్రకృతి అందాలు, గిరిజన జీవితాలు, సంస్కృతి సంప్రదాయాలు పరిశీలించి తన కెమెరాలతో బంధించి చూపర్లను సమ్మోహిత పరుస్తున్నాడు.అతని ప్రతిభకు లభిస్తున్న పురస్కారాల పట్ల ఫోటోగ్రఫీ అభిమానులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



# పురవీధుల గుండా శ్రీకృష్ణుని పల్లకి సేవ కార్యక్రమం

### హుజురాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర.

### శోభ యాత్రలో పాల్గొన్న పట్టణ సిఐ కరుణాకర్.



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 19/అక్షరం న్యూస్:

హుజరాబాద్ పట్టణములో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ వద్ద ప్రతిమ నెలకొల్పి నిత్య పూజలు చేసి 4వ రోజు మంగళవారం రోజున ఊరేగింపు నిర్వహించారు . 4వ రోజు శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు కొలువు ప్రాంగణం నుండి హుజురాబాద్ పురవీధుల్లో తిరిగి మంటపం వద్దకు పల్లకి సేవ చేశారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొన్నారు. పట్టణ వాసులు భక్తులు కలిసి కోలాట నృత్యాలు చేశారు. జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా హుజూరాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ పట్టణ సీఐ కరుణాకర్ పాల్గొని స్వామివారికి ఖాయా కర్పూరం సమర్పించి పల్లకి మోశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన భగవద్గీత జ్ఞానం అందరూ తెలుసుకొని ఆచరించి సన్మార్గంలో ప్రయాణించాలని తద్వారా మంచి సమాజం నిర్మాణం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి ,ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి లక్షట్ పేట్ శాఖ అధ్యక్షులు రసబత్తుల రావణ్ రాజు, శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, గోపికృష్ణ, తిరుపతి చారి, రాంబాబు, కుమారస్వామి, రామస్వామి,రాహుల్, శ్రవణ్, అభిరామ్, సిద్దార్థ్, శివ సాయి, ఫణిందర్, బోయినపల్లి సంతోష్, నరేష్, శ్రీదేవి, జ్యోతి, పద్మ, ప్రియాంక, సరిత, దివ్య, చంద్రవ్వ, మౌనిక, అక్షర, అద్వితీయ, నక్షత్ర, ఆశ్రిత ఆరాధ్య, గోదావరిఖని దివ్య, స్రవంతి, రాకేష్, మోక్షజ్ఞ, ఋషి, సంతోష్, భక్తులు కాలనీవాసులు పట్టణ ప్రజలు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.



# గోదావరిఖని మెయిన్ చౌరస్తా పోచమ్మ మైదాన్ వద్ద బిల్డింగుల కూల్చివేత





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని షాపింగ్ ఏరియాలోని చౌరస్తా వద్ద పోచమ్మ గుడికి అటు ఇటు వెలసిన షాపింగ్ బిల్డింగ్లను మంగళవారం సాయంత్రం నుంచి కూల్చి వెత ప్రారంభించారు. దాదాపు 25 బిల్డింగ్లను జెసిబి లతో కూల్చివేస్తున్నారు. ఇప్పటికే నోటీసులు ఇచ్చామని అయినా తమ బిల్డింగ్లను అక్రమ నిర్మాణాలను కూల్చివేయలేదని మున్సిపల్ అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 20 కి పైగా జెసిబి లతో గట్టి పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు ప్రారంభించారు.

ఆయా షాపులో యజమానులు తమకు సామాన్లు తీసుకోవడానికి సమయం ఇవ్వాలని కోరినప్పటికీ ఎవరు వినిపించుకోవడం లేదు. స్థానికులు ఈ సమాచారం తెలుసుకొని పెద్ద ఎత్తున చౌరస్తా వద్దకు చేరుకుంటున్నారు. ఎవరికి వాళ్లే తమ సెల్ ఫోన్లలో వీడియోలు తీసుకుంటూ షేర్ చేస్తున్నారు. గత సంవత్సర కాలంగా ఈ అక్రమ నిర్మాణాల పట్ల అటు సింగరేణి ఇటు మునిసిపల్ అధికారులు పెద్ద ఎత్తున కూల్చివేతలు ప్రారంభించారు. ఈ కూల్చివేతల వల్ల షాపుల యజమానులు దిక్కు లేక రోడ్డున పడుతున్నారు. పలువురు నిరసన వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

### కాలగర్భంలో కలిసిన చరిత్రను చూపేదె ఫోటో

### జమ్మికుంట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 19/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలో ఫోటో ,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు. చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడిలో ) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కటింగ్ చేసి, పండ్ల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది , నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియో అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి.సభ్యులు శ్రీధర్,పవన్, విజయ గిరి రాంబాబు, రత్న కుమార్ ,శివ,కొక్కుల శ్రీరాములు, పంజాల గణేష్ ,అవినాష్ . కోటగిరి కుమార్, కుమార్ . రోహిత్ . పొన్నగంటి విజయ్. విగ్నేష్ . రాజు వరం గంటి శ్రీనివాస్. పొన్నగంటి రాజు దొడ్డే అంజి, రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు



ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 18(అక్షరం న్యూస్) ఫోటో అనేది ఒక జీవ కళాని ఆ కలను కెమెరాలో బంధించి శాశ్వతంగా ఉంచడమే ఫోటోగ్రఫీ అలాంటి ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ శ్రీరాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాని కి ముఖ్య అతిథి ఆకుల మహేందర్ విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా దినోత్సవాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తీర్థాల వీరన్న, గోపతి ఎర్రమల్లన్న, పోలోజు రమేష్, నాగపురి పైడిరాజు, చింతం స్వామి, ఎండి అజ్జి, రామగిరి కృష్ణ, గెల్లు ప్రశాంత్ ,కానిగంటి శంకరయ్య, బోడ కుంటి నందన్న, మార్కా రవికుమార్, ఆవుల ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేసిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్




కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 19/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన శ్రీధర్ రావు తన మొబైల్ ఫోను పోయిందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఐఎంఈఏ నెంబర్ ఆధారంగా సి ఈ ఐ ఆర్ పోర్ట్రోల్ ద్వారా మొబైల్లో గుర్తించి బాధితులకి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సి ఈ ఐ ఆర్ పాట్రోల్ లో అప్లోడ్ చేసుకోవాలని ప్రజలకు సిఐ సూచించారు.

# సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రాలు.. ఏవో



ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 18(అక్షరం న్యూస్) వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద ఏం సాయ పనిముట్లు 50% సబ్సిడీపై అందిస్తున్నట్లు ఏవో భాస్కర్ అన్నారు ఈ సందర్భంగా అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతు సోదరులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు బ్యాటరీ స్ప్రేయర్ పవర్ స్ప్రేయర్ రోటవేటర్ స్ట్రాబెల్లర్ కేస్ వీల్స్ పవర్ టిల్లర్స్ పవర్ లీడర్స్ బాండ్ ఫార్మర్ సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ డ్రెస్ కట్టర్ యంత్రాలను సబ్సిడీపై అందించడం జరుగుతుందని ఆసక్తి కలవారు మరియు చిన్న సన్నకర్ రైతులు ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి అవసరం ఉన్న రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు పట్టా పాస్ బుక్ పుస్తకం ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ట్రాక్టర్ తో నడిచే పనిముట్లు కి ట్రాక్టర్ ఆర్ సి తో కూడిన దరఖాస్తు ఫారం వ్యవసాయస్థానాధికారికి ఇవ్వాలని సూచించారు చివరి తేదీ ఆగస్టు 25 వరకు ఉన్నదని వెంటనే వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఓదెల రైతు వేదిక లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 19/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదినాన్ని ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీకీ కొండంత అండ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అని అన్నారు. నిరంతరం ప్రజల కోసం ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న కొండ సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు చేసిన, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్, తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.

## కమల్, రజనీలతో లోకేశ్ మల్టీస్టారర్ మూవీ





కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు- కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్ఱ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

## దరుంధర్ మూవీ షూట్‌లో ఫుడ్ పాయిజనింగ్

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు- అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు- ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక చేయూత




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 19 /అక్షరం న్యూస్ : వేముల తన్మయి 5వ తరగతి విద్యార్థినికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తరుపున చిన్నారి విద్య నిమిత్తం రూ 5,000/- చెక్ ను వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విధ్యార్థిని ఉన్నత చదువులు చదవి కుటుంబ అభ్యున్నతికి కృషి చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ కోశాధికారి గుడుమాసు సత్యనారాయణ, సంకా కృష్ణార్జునరావు విద్యార్థిని తల్లి వేముల లక్ష్మి మరియు తాత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐ ఆధారిత హనుమాన్ మూవీ

### భారీ ఎత్తున నిర్మించేందుకు సన్నాహాలు

ఇప్పుడంతా పురాణాల కాలం నడుస్తోంది. పురాణాల ఆధారంగా చిత్రాలకు ఆదరణ పెరుగుతోంది. అలాగే
ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం బాగా పెరుగుతోంది. -టెక్నాలజీ రంగం నుంచి హెల్త్, ఎడ్యుకేషన్, బిజినెస్, ఎంటర్‌టెయిన్‌మెంట్ తో పాటు-.. ముఖ్యంగా సినిమా పరిశ్రమలో ఏఐకి డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కథలు రాయడం నుంచి విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ సన్నివేశాల వరకు ఏఐ ద్వారా సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని షార్ట్ ఫిల్మ్ఱ, యానిమేటెడ్ క్లిప్స్ మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాగా, ఇప్పుడు బాలీవుడ్ నుంచి ఒక భారీ పూర్తి స్థాయి ఏఐ సినిమా రాబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం 'చిరంజీవి హనుమాన్'. పురాణాల్లో అత్యంత శక్తివంతమైన దేవుడిగా, భక్తుడిగా పేరుగాంచిన హనుమంతుని శౌర్యం, భక్తి, అద్భుత గాథను ఏఐ ఆధారిత యానిమేషన్ శైలిలో చూపించబోతున్నారు. ఇది సాధారణ మిథాలజీ సినిమా కాదు, అత్యాధునిక సాంకేతికతతో



రూపొందించిన స్పెషల్ ప్రాజెక్ట్. హనుమంతుని ధైర్యం, భక్తి, సాహసాలను ఇప్పటివరకు స్క్రీన్‌పై చూడని విధంగా చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారట. ఈ ప్రాజెక్ట్‌ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు విక్రమ్ మల్హోత్రా, విజయ్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా నిర్మిస్తుండగా, విజువల్స్, గ్రాఫిక్స్, యాక్షన్ సన్నివేశాలను.. అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్లతో కలసి, ఏఐ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి, హనుమంతుని వ్యక్తిత్వాన్ని కొత్త కోణంలో చూపించబోతున్నారని టీమ్ వెల్లడించింది. ఇందులో భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అంతే కాదు ఈ చిత్రం వచ్చే ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# సందేశ సినిమాల్లో నారాయణమూర్తిదే పైచేయి

### నటుడు బ్రహ్మనందం కితాబు

ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్సిటీ- పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణమూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యావ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారాయణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్సరాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. అర్థం చేసుకోవాలి. సమాజం బరువు మోసే వ్యక్తి నారాయణమూర్తి. ఆయన ఒక శక్తి అన్నారు.



నారాయణమూర్తి చేసినన్ని మంచి పనులు నేను చేయలేదు. చేస్తానో, లేదో కూడా తెలియదు. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు-షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

# ఘనంగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే దినోత్సవం



భద్రాచలం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 19 /అక్షరం న్యూస్ : 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే దినోత్సవం సందర్భంగా స్థానిక వీరభద్ర ఫంక్షన్ హాల్ లో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రతి సంవత్సరం ఫోటోగ్రఫీ డే కి లోన్స్ ఇచ్చే విధానంలో ఈ సంవత్సరం కూడా సభ్యులకు 10,000 రూపాయలు చొప్పున 31 మందికి లోన్స్ ఇవ్వడం జరిగింది. తర్వాత సరోజినీ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో 25 కేజీల బియ్యం బస్తా పంపిణీ చేయడం జరిగింది, మరియు కహల్ అనాధ ఆశ్రమంలో మరో 25 కేజీల రైస్ బ్యాగ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ మాజీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వెంకటపతి రాజు భద్రాచలం మండలం గౌరవ అధ్యక్షులు ఎస్ కె. షరీఫ్ అధ్యక్షులు ఇజ్జాడ మోహన్ జోగారావు ప్రధాన కార్యదర్శి ఎస్కే జానీ కోశాధికారిని సత్యవతి పాల్వంచ మండల అధ్యక్షులు నాగరాజు బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు బాలకృష్ణ భద్రాచలం మండల గౌరవ సలహాదారులు శోభన్ బాబు శ్రీనివాస్ అశోక్ ఉపాధ్యక్షులు భాస్కర్ లోన్ రికవరీ ఆఫీసర్ సందీప్ మరియు మండల తదితరులు పాల్గొన్నారు..


## థగ్ లైఫ్ ఫలితం..నాన్నను దెబ్బతీయదు

**నటి శృతి హాసన్ కామెంట్స్**




అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.

## కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం




కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ -1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. ంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

# తిరిగి జట్టులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా

- శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు మొండిచేయి
- వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక
- ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన



ఆసియా కప్ 2025 టోర్నీకి బీసీసీఐ సెలక్షన్ కమిటీ టీమ్‌ను ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఆసియా కప్ ప్రారంభంకానుంది. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీకి ఎంతో ఉత్కంఠ తరువాత టీమ్‌ను ఎంపిక చేశారు. ముంబైలో వాతావరణం సరిగా లేకపోవడంతో టీమ్ ఎంపిక ఆలస్యమైంది. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జట్టులో చోటు కల్పిస్తూ.. వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు షాకిచ్చారు. కచ్చితంగా టీమ్‌లో ఉంటాడని భావించిన యశస్వి జైస్వాల్‌ను కూడా పక్కనపెట్టారు. జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయరగా ఎంపిక చేశారు. జితేష్ శర్మ రెండో వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన సిరాజ్ పేరును కూడా పరిగణలోకి తీసుకోలేదు. జైస్వాల్‌తోపాటు ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు.

ఈ టోర్నీ మొదట భారత్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా యుఎఈకి మార్చారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈతో పోరుతో ఆసియా కప్ వేట ప్రారంభిస్తుంది. మూడు రోజుల తర్వాత అదే వేదికపై పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆసియా కప్‌కు టీమిండియా జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి. అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

## శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు


**అగార్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు**



టీమిండియా వెటరన్ బ్యాటర్స్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఐపీఎల్ 2025లో మెరుగైన ప్రదర్శన చేసినా.. అతనికి అవకాశం ఇవ్వకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇదే విషయాన్ని అగార్కర్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.అయ్యర్‌కు భారత టీ20 జట్టులో చోటు లేదని, అతని కోసం ఎవర్నీ తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదన్నాడు. జట్టులోకి 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమన్నాడు. 'శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌లు తప్పని పరిస్థితుల్లో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడటం దురదృష్టకరం. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. అంతేకాకుండా అతని వల్ల టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. శ్రేయస్ అయ్యర్ పరిస్థితి కూడా దురదృష్టకరమే. శ్రేయస్ అయ్యర్ కోసం జట్టులో ఎవర్నీ తప్పించాలి? మీరే చెప్పండి? ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు. అదే సమయంలో మా తప్పు కూడా లేదు. మేం కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. మరోవైపు సంజూ శాంసన్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'టీ20 జట్టును ఎంపిక చేసేటప్పుడు ఐపీఎల్ ప్రదర్శనలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని టెస్ట్ సిరీస్‌ల కారణంగా.. టీ20ల్లో చాలా మంది ఆటగాళ్లు ఆడాల్సి వచ్చింది. దాంతో టెస్ట్ క్రికెట్ ఆడే ఆటగాళ్ల టీ20 సామర్థ్యం తగ్గినట్లు కాదు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లు టీ20 ఫార్మాట్‌కు అందుబాటులో లేనప్పుడు సంజూ శాంసన్, అభిషేక్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అభిషేక్ అద్భుతమైన ప్రదర్శన తనను పక్కన పెట్టలేని పరిస్థితిని తీసుకొచ్చాడు. అంతేకాకుండా అతని ద్వారా టీమిండియాకు అదనపు బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. టీ20 ప్రపంచకప్ తర్వాత శ్రీలంక వేదికగా జరిగిన టీ20 సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇప్పుడు అతను అందుబాటులో ఉండటంతో జట్టులోకి తీసుకున్నాం. సెలెక్షన్ కమీటీగా 15 మందిని ఎంపిక చేయడం మా పని. బ్యాటింగ్ లైనప్ ఎంచుకోవడం టీమిండియా మేనేజ్‌మెంట్ తలనొప్పి. టీ20 క్రికెట్‌లో భారత్‌కు చాలా డెప్త్, ఆప్షన్స్ ఉన్నాయి.'అని చెప్పుకొచ్చాడు. అగార్కర్ కామెంట్స్‌ను బట్టి చూస్తే శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడనిపిస్తోంది. అదే జరిగితే సంజూ శాంసన్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ప్రసిధ్ కృష్ణ విషయంలో నిర్ణయాలు కరెక్ట్ కాదు

**గంభీర్, మోర్కెల్ పై భరత్ అరుణ్ సీరియస్**




టీమ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పై టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ సీరియస్ అయ్యాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో పేసర్ ప్రసిధ్ కృష్ణ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు కరెక్ట్ కాదని విమర్శించాడు. ప్రసిధ్ కృష్ణ తన బౌలింగ్ లెంగ్త్‌ను మార్చుకుని, బాగా బౌలింగ్ చేస్తున్న టైమ్‌లోనే అతన్ని పక్కనపెట్టేశారని అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయంతో అతని రిథమ్ పోయిందని, గ్రోత్ ఆగిపోయిందని భరత్ అరుణ్ అసహనం వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్‌తో ఆడిన అండర్సన్- టెండూల్కర్ సిరీస్‌లో ప్రసిధ్ ఐదు టెస్టుల్లో మూడింటిలో ఆడి 14 వికెట్లు తీశాడు. కానీ, స్టార్టింగ్ మాత్రం చాలా టఫ్‌గా సాగింది. హెడింగ్లీలో జరిగిన ఫస్ట్ టెస్టులో, ప్రసిధ్ ఎక్కువగా షార్ట్ బాల్స్ వేసి, ఓవర్‌కు ఐదుకు పైగా రన్స్ ఇచ్చేశాడు. ఆ మ్యాచ్ ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ తర్వాత, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో గుడ్-లెంగ్త్ బాల్స్ వేయాలని అతనికి క్లియర్‌గా చెప్పినట్లు అరుణ్ గుర్తుచేశాడు. షాకింగ్ విషయం ఏంటంటే, నెక్స్ట్ మ్యాచ్‌లోనే ప్రసిధ్ తన లెంగ్త్‌ను మార్చుకుని, కంట్రోల్‌తో బౌలింగ్ చేయడం స్టార్ట్ చేశాడు. సరిగ్గా అదే టైమ్‌లో అతన్ని డ్రాప్ చేశారు.బుమ్రా టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చినప్పుడు, ఎవరో ఒకరు తప్పుకోవాల్సిందేనని అరుణ్ ఒప్పుకున్నాడు. కానీ, లార్డ్స్‌లో తీసుకున్న నిర్ణయమే అతనికి నచ్చలేదు. అప్పుడప్పుడే ఫామ్ అందుకుంటున్న ప్రసిధ్ కృష్ణను పక్కనపెట్టి, డెబ్యూ ప్లేయర్ అన్షుల్ కంబోజ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. ఆ టెస్టులో ఇండియా 22 రన్స్‌తో ఓడిపోయింది. గంటకు 140 కి.మీ స్పీడ్‌తో బౌలింగ్ చేసే ఒక బౌలర్, కరెక్ట్ లెంగ్త్ అందుకున్నప్పుడు, అతన్ని ఎంకరేజ్ చేయాలి గానీ, బెంచ్‌కి పరిమితం చేయడం ఏంటని అరుణ్ క్వశ్చన్ చేశాడు."మీరు గేమ్‌కు కాదు, ప్లేయర్‌కు, అతని మైండ్‌సెట్‌కు కోచింగ్ ఇవ్వాలి" అని అరుణ్ స్ట్రాంగ్‌గా చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు పిచ్, కండిషన్స్ ఎలా ఉన్నాయో అర్థమయ్యాక, అతనికి బ్యాకప్‌గా ఉండాలి. ముఖ్యంగా, ఒక మిస్టేక్‌ను సరిదిద్దుకున్నాక అతన్ని టీమ్ నుంచి తీసేస్తే, అది అతని కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీయడమే కాకుండా, లెర్నింగ్ కర్వ్‌ను కూడా పాడు చేస్తుందని అరుణ్ చెప్పుకొచ్చాడు.సిరీస్ డిసైడ్ చేసే ఓవల్ టెస్టులో ప్రసిధ్‌ను మళ్లీ టీమ్‌లోకి తీసుకోగా, ఆ మ్యాచ్‌లో అతను చెలరేగిపోయాడు. మ్యాచ్ మొత్తంలో 8 వికెట్లు పడగొట్టి, సిరాజ్‌తో కలిసి ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను కుప్ప కూల్చేశాడు. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా సెన్సేషనల్ విక్టరీ కొట్టి సిరీస్‌ను లెవెల్ చేసింది. దీంతో, అరుణ్ చెప్పిన మాటలు 100% కరెక్ట్ అయ్యాయి. సరైన టైమ్‌లో నమ్మకం పెట్టి ఉంటే, ప్రసిధ్ ఈ ఫామ్‌ను ఎప్పుడో అందుకునేవాడు.అయితే, అరుణ్ కామెంట్స్ ప్రసిధ్ టాలెంట్‌ను క్వశ్చన్ చేసేవి కాదు. "గంటకు 140 కి.మీ స్పీడ్‌తో కన్సిస్టెంట్‌గా బౌలింగ్ చేసే ఏ బౌలర్‌కైనా టాలెంట్ ఉంటుంది" అని క్లారిటీ ఇచ్చాడు. ప్రాబ్లమ్ అతని ఎబిలిటీతో కాదు, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో సరైన లెంగ్త్ ఎంచుకోవడంలోనే వచ్చింది. అది కోచింగ్ ద్వారా ఈజీగా సెట్ చేయొచ్చని, దానికోసం అతన్ని డ్రాప్ చేయాల్సిన అవసరం లేదని అరుణ్ స్పష్టం చేశాడు.

## గౌతమి ఘాట్ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ - డే

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 19 /అక్షరం న్యూస్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని గోదావరి కరకట్ట వద్ద గౌతమీ ఘాట్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడుజోసెఫ్ నిసెఫోర్ నీప్సే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ఫోటోగ్రఫీ లో ఉన్న సమస్యలపై సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కార్డులు మంజూరు చేయాలని కోరారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609